# కరీంనగర్ వార్త

ఆదివారం 5, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్




2లో...

## ఆగుతున్న గుండెలు

సింగరేణి కార్మికులను కబళిస్తున్న వ్యాధులు




2 లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త**

సింగరేణి కాలరీస్ సంస్థలో గుండె పోటుతో కార్మికులు, అధికారులు నేలకొరుగుతున్నారు. కార్మికులకు వైద్యం అందుబాటులో వైద్యం అనే నినాదం వినడానికి చాలా బాగుంటుంది. మోడల్ మాంచెస్టర్‌గా పేరు పొంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన భారీ పరిశ్రమలు కలిగి ఉండటంతోపాటు సాంకేతిక పరిజ్ఞానంతో అనేక మంది విద్యావంతులు ఉన్న ఈ ప్రాంతంలో కనీసం ఒక గుండె వైద్య నిపుణులు లేకపోవడం నిజంగానే బాధపడాల్సిన విషయం. ఇక్కడి సింగరేణి కాలరీస్ సంస్థ ప్రతి ఏటా వేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సింగరేణి సంస్థ చెల్లిస్తుంది.

- వైద్యం అందక రోధిస్తున్న కుటుంబాలు
- సింగరేణికి బరువైన కార్డియాలజిస్ట్
- కార్మికులకు వైద్యం అందని ద్రాక్షేనా..?

## ఆశల పల్లకిలో..



2 లో..

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రజలను ఊరిస్తున్నాయి. ఈ సంక్షేమ పథకాల అమలు ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తున్నాయి. దీంతో వాటి అమలుపై ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు.

- రాష్ట్ర బడ్జెట్‌పై ఆశలెన్నో..
- ఊరిస్తున్న సంక్షేమ పథకాలు
- దళిత బంధుపై బోలెడు ఆశలు
- సబ్సిడీ గొర్రెల పథకంపై గొల్ల కురుమల ఆసక్తి
- కేసీఆర్ ఇళ్ల కొరకు ఎదురు చూపులు
- నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించే అవకాశాలు

## అప్పుల బాధతో తండ్రి, ఇద్దరు కూతుళ్లు ఆత్మహత్య

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అప్పుల బాధతో ఓ తండ్రి, ఇద్దరు కూతుళ్ల ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగిత్యాల జిల్లాలో చోటు చేసుకుంది. జగిత్యాల మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన జలపతి రెడ్డి (40) అనేకమంది దగ్గర అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్నాడు. పంట దిగుబడిరాకా తీవ్రంగా నష్టపోయాడు.



2 లో..

## కిడ్నాప్ కథ సుఖాంతం

**కరీంనగర్, ప్రభాతవార్త**




మూడు రోజుల క్రితం కరీంనగర్ పట్టణం మంకమ్మ తోట ప్రాంతం నుండి జయశ్రీ అలియాస్ బ్రహ్మకుమారి అనే మహిళ ఇద్దరు పిల్లలను ఒక బాబు, ఒక పాపను చాక్లెట్లు ఇప్పిస్తా అని నమ్మించి మహారాష్ట్రకు వరకు తీసుకువెళ్ళింది. అక్కడ పిల్లలను అమ్మే ప్రయత్నం చేస్తున్నట్లు పిల్లలు గ్రహించి చాకచక్యంగా వారి దగ్గర ఉన్న చిన్న మొబైల్ ఫోన్‌తో పోలీస్ వారికి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. పోలీస్ వారు చైల్డ్‌లైన్ 1098 వారికి రైల్వే పోలీస్‌కు సమాచారం ఇచ్చి రెస్క్యూ చేయమని చెప్పారు.

## ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రాలకు 4.20 కోట్లు నిధులు మంజూరు

**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి నియోజకవర్గంలోని 21 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలకు భవనాల నిర్మాణాల కోసం ప్రభుత్వం ద్వారా 4.20 కోట్లు నిధులు మంజూరు అయినట్లు రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం ఫోన్ ద్వారా తెలిపారు.



2వ పేజీలో...

# ఆగుతున్న గుండెలు

మొదటి పేజీ తరువాయి...

వేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో తీసుకోవడంతోపాటు ప్రపంచంలో అత్యంత విలువైన పవర్ విద్యుత్ ఉత్పాదనలో ప్రధాన ఇంధనమైన బొగ్గు అందిస్తుంది. ఈ బొగ్గు గనులలో పని చేసే కార్మికులు గుండె నొప్పితో పిట్టల్లా రాలినట్లు పడిపోతున్నారు. గుండె పోటు భారీన పడి మృత్యువాత పడే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రతి నెల క్రమం తప్పకుండా నెలకు కనీసం ఐదుగురికి తక్కువ గాకుండా మృతి చెందినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడిస్తున్నాయి. గోదావరిఖని పట్టణానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక మెడికల్ కాలేజీ కేటాయించడం ప్రథమంగా మొదటి సంవత్సరం ప్రారంభం కూడా అయింది. అయినా ఇక్కడి ప్రభుత్వ వైద్యశాలలో కూడా ఒక గుండె వైద్య నిపుణులు లేదంటే ప్రభుత్వం కార్మిక క్షేత్రమైన గోదావరిఖని ప్రాంతంలో వేలాది మంది కార్మిక వర్గం నివాసముండే ప్రజల సంఖ్య మొత్తం దాదాపు మూడు లక్షల మంది ప్రజలు నివసించే రామగుండం నియోజక వర్గం ప్రాంతంలో ఒక్క డాక్టర్ లేకపోవడం, ఇంకా ఇక్కడి ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ముఖ్యమైన నాయకులు ఎలా సమర్పించుకుంటారో అర్థం కానీ సమస్య. ఇకనైనా ఇక్కడి ప్రజల వైద్య అవసరాలకు అనుగుణంగా కనీసం ఒక్క గుండె వైద్య నిపుణులు మాత్రమే గాకుండా ఇతర ప్రముఖ వైద్య నిపుణులను కూడా



కేటాయించాలని, అందుకు ప్రజాప్రతినిధులు ముందుకు సాగాలని ప్రజలు కోరుతున్నారు. గుండె నొప్పి వచ్చిందంటే ఇక అంటే అనే సమాధానం వస్తుంది. అయితే ఇక్కడ డబ్బులు గల వారైనా, నిరుపేదలకు ఎవరికి ఇక్కడ అందని వైద్యం అన్నట్లు ఉంది.

# ఆశల పల్లకిలో

మొదటి పేజీ తరువాయి...

మరొక వైపు ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుతుండడంతో పాటు సోమవారం రాష్ట్ర బడ్జెట్ కూడా ప్రవేశపెడుతున్న క్రమంలో సంక్షేమ పథకాలపై ప్రజల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. ఎన్నికలకు ముందు ప్రవేశపెడుతున్న ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం పలు వర్గాలకు తీపి కబురు చెబుతుందన్న ఆశాభావం సర్వత్రా వ్యక్తమవుతుంది. జిల్లాలో వేల సంఖ్యలో లబ్దిదారులు దళిత బంధు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకాలపై ఆశలు పెట్టుకున్నారు. ఈ మూడు స ంక్షేమ పథకాలు రేపు, మాపు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేయడం తప్ప ఆచరణలో ఎక్కడా అమలు జరగడం లేదు. ప్రభుత్వ సమాచారం ప్రకారం కీలకమైన ఈ మూడు సంక్షేమ పథకాల అమలును ఫిబ్రవరి నెలలో అమలు చేసేందుకు కసరత్తు చేసు_్తన్నట్లు సమాచారం. ఫిబ్రవరి నెలలో జరగకపోతే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఈ సంక్షేమ పథకాలు అమలు కావచ్చని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సొంత స్థలం ఉన్నవారికి ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం ప్రభుత్వం చేస్తుందని ప్రచారం జరిగినా ఆ తరువాత రూ. 3 లక్షలు అందజేస్తామని పేర్కొంది. ఈ లెక్కన ఉమ్మడి జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు కెసిఆర్ ఇళ్ల పథకం మార్గదర్శకాలను రూపొందించడంపై ప్రభుత్వం గత ఏడాది కాలంగా కసరత్తు చేస్తుంది. కెసిఆర్ ఇళ్ల పథకం మార్గదర్శకాలను ఎప్పుడు ఖరారు చేస్తారా అనేది ఆసక్తిగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకంపై పేద కుటుంబాలు చాలా ఆశలు పెట్టుకున్నారు. ఆర్థిక సంవత్సరంలో ఒకో ్క అసెంబ్లీ నియోజకవర్గానికి 1500 దళిత బంధు యూనిట్‌లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ యూనిట్లకు ఆర్థిక సహాయం చేసేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు కూడా చేశారు. ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి చివరి నాటికి మూడు దశల్లో దళిత బంధు పథకం కింద లబ్దిదారుల ఎంపిక ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. గత ఏడాది అక్టోబర్‌లో మొదటి విడతలో 500 మంది లబ్దిదారులను ఎంపిక చేయాలని నిర్ణయించారు. ఆ తరువాత ఈ ప్రక్రియ నిలిచిపోయింది. తాజాగా పథకం మార్గదర్శకాలలో మార్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో దళిత బంధు కింద లబ్దిదారుల ఎంపిక పూర్తిగా ఆగిపోయింది. మరో రెండు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తోంది. ఈలోపు ప్రతి నియోజకవర్గంలో 1500 మంది లబ్దిదారులకు దళితబంధుకు ఒకేసారి ఎంపిక చేయడం అసాధ్యంగా కనిపిస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 8 వేల దళిత బంధు యూనిట్లు జిల్లాకు మంజూరు కావాల్సి ఉంది. ఈ పథకంపై దళిత కుటుంబాలు కొండంత ఆశలు పెట్టుకున్నారు. సబ్సిడీ గొర్రెల పథకం రెండవ విడత అమలు కొరకు జిల్లాలో దాదాపు 10 వేల మంది గొల్ల కురుమలు ఎదురుచూస్తున్నారు. అదిగో పథకం అమలు అంటూ ప్రతి నెల ప్రచారం జరుగుతున్నా ఆచరణలో మాత్రం సబ్సిడీ గొర్రెల పథకం అమలు జరగడం లేదు. ఇదిలా ఉండగా రెండవ విడతలో యూనిట్ విలువ రూ. 1.25 లక్షలు నుండి రూ. 1.75 లక్షలకు పెంచారు. 75 శాతం సబ్సిడీ కింద యూనిట్‌కు ప్రభుత్వం రూ. 1,31,250 చెల్లిస్తుంది. రూ. 43,750 లబ్దిదారుడి వాటాగా ప్రభుత్వం నిర్ణయించింది. చాలా వరకు అర్హులైన లబ్దిదారుల నుండి బ్యాంకు డిడిలను కూడా తీసుకున్నారు. ప్రజాప్రతినిధులు ప్రతి నెలా సబ్సిడీ గొర్రెల పథకంపై ప్రకటనలు చేయడం తప్ప అమలు చేయడం లేదు. జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో గొల్ల, కురుమలు రెండో విడత పథకం కొరకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు



మొదటి పేజీ తరువాయి...

## పిడి యాక్ట్ నమోదు చేయండి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఎవరైనా అసాంఘీక కార్యక్రమాలు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేస్తామన్న రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ పేర్కొన్నారు.రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్,జిల్లాల ఎస్పీలతో,పోలీస్ కమిషనర్లతో గ్రేవ్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్,పిడి యాక్ట్,గురించి డిజిపి ఆఫీస్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ తరచూ అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతూ,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రమాదం ఉన్న వ్యక్తులను గుర్తించి వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని అన్నారు.పిడి యాక్ట్ నియామకాల ప్రకారం నిర్ణీత కాల వ్యవధిలో ఒకే తరహా ఈ యొక్క పిడి యాక్ట్ చట్టాన్ని నిందితుల హైకోర్టులో సవాలు చేసే అవకాశం ఉంటుందని దానికి అనుకూలంగా సరైన ఆధారాలతో పిడి యాక్ట్ నమోదు చేయాలని సూచించారు.హైకోర్టు ప్రభుత్వ స్పెషల్ జిపి ముజీద్ కుమార్ సదాశివాని పిడి యాక్ట్ అమెండ్మెంట్ గరుడ గట్టిన నేరస్తులపై పిడి యాక్ట్ ఏ సమయంలో ఎన్ని రోజులలో ఎన్ని నెలల్లో నేర ప్రవృత్తిని బట్టి నేరస్తులపై ఏఏ కేసులలో పెట్టాలో తదితర అంశాల గురించి వివరించడం జరిగింది.కొత్తగా జిల్లాలలో,కమిషనరేట్లలో భాధ్యతలు స్వీకరించిన ఎస్పీలు పోలీస్ కమిషనర్లు ఆయొక్క ప్రాంతాలపై పూర్తి పట్టు సాధించి నేరాల నియంత్రణకు కృషి చేయాలని డిజిపి సూచించారు.ఈ వీడియో కాన్పరెన్స్‌లో జిల్లా ఎస్పీ భాస్కర్, డిఎస్పీలు, రామాంజనేయులు, ప్రకాష్, రవీంద్రరెడ్డి, ఎస్బీ, డిసిఆర్బీ, ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాస్, మలయ్య, సిఐలు రాజశేఖర్ రాజు, కిషోర్, కోటేశ్వర్, రమణమూర్తి, సరిలాల్ ఐటీ కోర్, డిసిఆర్‌బీ సిబ్బంది పాల్గొన్నారు.

# కిడ్నాప్ కథ సుఖాంతం

మొదటి పేజీ తరువాయి...




వెంటనే వారు స్పందించి మహిళా నుండి రెస్క్యూ చేసి బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచారు. వారు వివరాలు సేకరించి , తల్లిదండ్రులకు కరీంనగర్ బాలల సంక్షేమ సమితి వారికి సమాచారం ఇచ్చారు. పిల్లల తండ్రులు మహారాష్ట్రకి వెళ్ళి పోలీస్ సహాయంతో పిల్లలను తీసుకొని కరీంనగర్‌కు శనివారం ఉదయం బాల రక్ష భవన్‌కు వచ్చారు. చైల్డ్ లైన్ 1098వారు బాలల పరిరక్షణ పథకం వారు సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించి బాలల సంక్షేమ సమితి కరీంనగర్ వారి ఆదేశాల మేరకు తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ ధనలక్ష్మీ మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పిల్లలను ఇవరిని నమ్మి వదిలి వెళ్ళవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు రెండ్ల కళింగ శేఖర్, రాధ, అర్చన, విజయ, చైల్డ్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ సంపత్, ఇంచార్జీ డిసీపీఓ శాంత, సోషల్ వర్కర్స్ రమేష్, కవిత, చైల్డ్ లైన్ టీం మెంబర్ సాయికిరణ్, పోలీస్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.




# అప్పుల బాధతో తండ్రి, ఇద్దరు కూతుళ్లు ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి...

అప్పులు ఇచ్చినవారు తిరుపతి రెడ్డిని అప్పు కట్టుమని అడగడంతో మనోవేదన గురైన తిరుపతిరెడ్డి తన ఇద్దరు ప్రణీత (11) మధుమిత (8) కూతుళ్లతో నర్సింగాపూర్‌లోని వ్యవసాయ భూమి వద్ద సూసైడ్ నోట్ రాసి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.అక్కడ లభించిన సూసైడ్ నోట్ ఆధారంగా బావిలో ప్రణీత,మధుమితల దేహాలను పోలీసులు గుర్తించారు.ఈత గాళ్ల సాయంతో మృతుదేహాలను బయటకు తీయించారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.



## ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రాలకు 4.20 కోట్లు

# నిధులు మంజూరు

మొదటి పేజీ తరువాయి...

ఒక్కొక్క ఉప కేంద్రానికి 20 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయని, ధర్మపురి మండలంలో రాజారాం, నక్కలపేట, ధర్మపురి, దోనూరు, గొల్లపల్లి మండలంలో ఇబ్రహీంనగర్, చందోలి, గొల్లపల్లి, తిరుమలాపూర్, పెగడపల్లి మండలంలో లింగాపూర్, ఐతుపల్లి, పెగడపెల్లి, తిరుమలాపూర్, ఆరెవెల్లి, వెల్గటూర్ మండలంలో చెగ్యాం, పెండపెల్లి, కిషన్‌రావుపేట, కప్పరావుపేట, అంబారీపేటలో ఉపకేంద్రాల భవన నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని, నిధులు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి కేసీఆర్, వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.



# సిలిండర్ పేలి పూరి గుడిసె దగ్ధం

### కూతురు వివాహం కోసం దాచిన డబ్బు, నగలు బూడిద పాలు

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో శనివారం ప్రమాదవశాత్తు వంట గ్యాస్ సిలిండర్ పేలి మంటలు వ్యాపించి పూరి గుడిసె దగ్గం అయింది. గ్రామానికి చెందిన బండారి పెద్ద కనుకయ్య, భార్య పిల్లలు పూరి గుడిసెలో నివాసం సాగిస్తున్నారు. కనుకయ్య కూతురు స్టౌవ్‌పై పాలు పెట్టి తన పక్క బాబాయి ఇంటికి వెళ్లి వచ్చే సరికి సిలిండర్ పేలి మంటలు వ్యాపించి పూరి గుడిసె పూర్తిగా దగ్ధం అయింది. గ్యాస్ సిలిండర్ పెద్ద శబ్దముతో కొంత ఎత్తు ప్రాంతము వరకు ఎగిరి పేలి పోయి ముక్కలు ముక్కలు అయింది. సంఘటన స్థలంలోకి



చెరుకున్న సర్పంచ్ సాయిని సత్తమ్మ అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు వచ్చే వరకే పూర్తి గుడిసె, గుడిసెలో ఉన్న వస్తువులు కాలిపోయాయి. సిలిండర్ పేలే సమయంలో ఇంట్లో ఎవరు లేనందున ప్రాణ నష్టం జరగలేదు. గుడిసెలో రూ. 5లక్షలు, ఐదు తులాల బంగారు ఆభరణాలు, సుమారు ముప్పై క్వింటాల్ల పత్తి, పది క్వింటాల్ల వడ్లు, బియ్యం పూర్తిగా బుగ్గి పాలయ్యాయి బాధితుడు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ సత్తయ్య, ఆర్ఐ శ్రీనివాస్ పరిశీలించి పంచనామా నిర్వహించారు. జరిగిన విషయాన్ని మంత్రి ఈశ్వర్ దృష్టికి బిర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సాయిని రవి తీసుకెళ్లగా మంత్రి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున ఆదుకుంటా మన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని సర్పంచ్ సాయిని సత్తమ్మ, ఉప సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సాయిని రవి కోరారు.

## నేరాలు-దారుణాలు

## బాధిక కుటుంబానికి పరామర్శ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన బండారి పెద్ద కనుకయ్య పూరి గుడిసె శనివారం ప్రమాదవశాత్తు వంట గ్యాస్ సిలిండర్ పేలి మంటలు వ్యాపించి పూరి గుడిసె దగ్గం అయింది. సంఘటన స్థలానికి జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను వివరాలు ఆడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తురుపున బాధిత కుటుంభాన్ని ఆదుకోవాలని తహసీల్దార్‌కు పోన్ చేసి మాట్లాడారు. వారికి వెంటనే డబుల్ బెడ్ రూము ఇల్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం నష్ట పరిహారం ఆందించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఎట్టం రవి ఆనారోగ్య కారణాలతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, నాయకులు మ్యాక తిరుపతి రెడ్డి, లింగంపెల్లి మహేష్, ఆరెల్లి లచ్చయ్య, ఆరికట్ల సంజీవ్ తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమ నిధికి పదివేల కోట్లు కేటాయించాలి

### -రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండెల మారుతి

మంథని,ఫిబ్రవరి04,ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ నిధికి పదివేల కోట్లను కేటాయించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండెల మారుతి డిమాండ్ చేశారు. వివరాల్లోకి వేళ్ళితే శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమకారుల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్ర వచ్చిందన్నారు. వారి సంక్షేమ నిధికి ప్రభుత్వం ఇప్పటికైనా పదివేల కోట్లతో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అదే విధంగా ఈనెల 5న పెద్దపల్లి పోస్టర్‌ను ఆవిష్కరించనున్నమని అన్నారు. మంథని నియోకవర్గంలోని ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొన్న విజయవంతం చేయాలని కోరారు. అదే విదంగా హైదరబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 12న పోస్టర్ ఆవిష్కరించి ప్రభుత్వంకు వినతిపత్రంను అందజేయడం జరుగుతుందన్నారు. ఈక్యార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళ అధ్యక్షులు పి.జ్యోతిరెడ్డి, కార్యదర్శి ముక్కె ఈశ్వరమ్మ, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వేల్పుల గట్టయ్య, రాష్ట్ర కార్యదర్శి రామగుడు మారుతి, మంథని విజయ్, తదితరులున్నారు.

## నేడు లాలపల్లిలో ఉచిత మెగా శిబిరం

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలోని శ్రీమల్లికార్జునస్వామి దేవాలయ ఆవణంలో ఆదివారం కీర్తిశేషులు అల్లంకి భూమయ్య సుశీలల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నాట్లు మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ గుర్రం మల్లారెడ్డి తెలిపారు. ప్రజలు ఆ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి సింగిరెడ్డి, ఎల్లవ్వ, రాజేశ్వర్‌రెడ్డి,పాలకవర్గం కోరారు.

## జూనియర్ కళాశాల వరండాకు గ్రిల్స్ అందజేత

సుల్తానాబాద్, ప్రభాతవార్త :

మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలోని వరండాకు బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధి కోలేటి సతీష్‌కుమార్ ద్వారా జూనియర్ కాలేజీ గ్రౌండ్ ఫ్లోర్‌లోని వరండాకు గ్రిల్స్‌ను అందజేశారు. రన్నర్స్ ప్రతినిధి మాట్లాడతూ బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, గ్రిల్స్ ఏర్పాటు చేయడం ద్వారా కళాశాలలోని వాటర్ ప్లాంట్, సీసీ కెమెరాలు తదితర వాటిని కాపాడుకోవచ్చన్నారు. కోలేటి సతీష్‌కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత, కౌన్సిలర్ జ్ఞానేశ్వరిగణపతి, అల్లంకి లింగమూర్తి, కొమురవెల్లి రామ్మూర్తి, కొల్లూరు అశోక్, కోలేటి సంతోష్, కళాశాల పూర్వపు విద్యార్థులు, ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పన్నూరులో తృణ ధాన్యాలపై అవగహన

రామగిరి,ఫిబ్రవరి04,ప్రభాతవార్త



మండలంలోని పన్నూరు గ్రామాలోని ప్రజలకు తృణ ధాన్యాలపై శ్రీకొండ లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ ప్రిన్స్‌పాల్ అవగహనను కల్పించారు. వివరాల్లోకి వేళ్ళితే శనివారం మండలంలోని పన్నూరు గ్రామ సర్పంచ్ అల్లం పద్మ పర్యవేక్షణలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో తృణ ధాన్యాలపై అవగాహన కల్పించారు. అదే విధంగా ప్రతి ఒక్కరు ఆహారంపై తృణ ధాన్యలు ఎక్కువగా తీసుకోవడం వల్ల అనేక లభాలుంటాయని వివరించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శోభరాణి, కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు, గ్రామంలోని ప్రజలున్నారు.

## బీజేపి ఐటి,సోషల్ మీడియా కన్వీనర్‌గా రామగిరి నాయకుడు

రామగిరి,ఫిబ్రవరి04, ప్రభాతవార్త



భారతీయ జానతపార్టీ ఐటి, సోషల్ మీడియా మంథని నియోకవర్గ జాయింట్ కన్వీనర్‌గా రామగిరి నాయకుడు తొట్ల రాజు నియమక మయ్యారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంకు చెందిన తొట్లరాజును భారతీయ జానతపార్టీ ఐటి, సోషల్ మీడియా మంథని నియోకవర్గ జాయింట్ కన్వీనర్‌గా నియమిస్తూ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ భీమరపు సంపత్, రాష్ట్ర ఐటి సెల్ కన్వీనర్ వెంకటరమణ ఉత్తర్వులను అందజేశారు. ఈసందర్భంగా తొట్లరాజు మాట్లాడుతూ తన నియమకంకు సహకరించిన నియోకవర్గ ఇంచార్జీ చంద్రుపట్ల సునీల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అందె వెంకటేశం తల్లి లచ్చవ్వ ఆనారోగ్య సమస్యలతో శనివారం మృతి చెందగా వారి కుటుంభాన్ని పెగడపల్లి సింగల్‌విండొ చైర్మన్ వోరుగంటి రమణారావు పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, నాయకులు రాజమల్లు తదితరులు ఉన్నారు.

## అనుమానాస్పదంగా వివాహిత మృతి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన తొట్ల సుమలత (35) తన పత్తి చేనులో పత్తి తీయడానికి శుక్రవారం ఇంటి నుంచి చేను వద్దకు వెళ్లిన సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో భర్త రవి శుక్రవారం సాయంత్రం చేను వద్దకు వెళ్లి చూడటంతో పత్తి చేనులో శవమై కనిపించింది. వివాహిత మృతి గల కారణాలు తెలియాల్సి ఉంది. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై రాజవర్ధన్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పదంగా కేసు కింద నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నాటుసారాయి విక్రయదారునికి ఒక లక్ష జరిమానా

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి ఎక్సైజ్ పరిధిలోని మల్లాపూర్ మండలంలోని అడవిరేగుంట గ్రామానికి చెందిన నాటుసారా విక్రయదారుడు లంక భూమయ్యకు మల్లాపూర్ తహసీల్దార్ రవీంధర్ ఒక లక్ష రూ.లు జరిమానా విధించగా నిందితుడు అట్టి జరిమానాను శనివారం ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు ఎక్సైజ్ సిఐ రాధ తెలిపారు. ఈ మేరకు ఎక్సైజ్ సిఐ రాధ మాట్లాడుతూ గత సంవత్సరం జనవరి 12న గుడుంబా విక్రయిస్తూ భూమయ్య పట్టుబడగా తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. జనవరి 19న మరోమారు గుడుంబా విక్రయిస్తూ పట్టుబడగా బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు తహసీల్దార్ రవీంధర్



నిందితుడికి ఒక లక్ష రూ.ల జరిమానా చెల్లించాలని ఆదేశించగా నిందితుడు భూమ య్య ఒక లక్షరూ. జరి మానా చెల్లించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిషేది తమైన గుడుంబా తయారీ, అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలతో పాటు జరిమానా విధించబడునని తెలిపరు. అలాగే ఎవరైనా గుడుంబా తయారీ, విక్రయాలు జరిపితే సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడునని తెలిపారు.

# క్యాన్సర్ మహమ్మారిపై అవగాహన ర్యాలీ

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సనా జవేరియా ఆధ్వర్యంలో కోరపల్లి గ్రామంలో పాఠశాల విద్యార్థులతో కలిసి ఆరోగ్య శాఖ సిబ్బంది క్యాన్సర్ అవెర్నెస్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన అలవాట్లతో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణాలలో క్యాన్సర్ ఒకటి. జీవన శైలి మార్పులు, రెగ్యులర్ చెకప్‌లు ముందస్తుగా గుర్తించడం చికిత్స చేయడం గురించి కొంచెం



అవగాహన ఉంటే ప్రపంచవ్యాప్తంగా ఈ మరణాలలో 40 శాతం నివారించవచ్చని తెలిపారు. క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం దాని నివారణకు ప్రోత్సహించడం కోసం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు. క్యాన్సర్ ప్రభావాన్ని తగ్గించేందుకు కృషి చేసేందుకు ప్రభుత్వాలు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, సాధారణ ప్రజల దృష్టిని ఆక ర్షించడం ఈ సంస్మరణ లక్ష్యం అని అన్నారు. పొగాకుకు దూరంగా ఉండటం, ఆల్కహాల్‌లో పరి మితం చేయడం, చర్మాన్ని రక్షించుకోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లతో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సనా జవేరియా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, సూపర్‌వైజర్ సాంబయ్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆకుల మహేందర్

### -- నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్‌ను మున్నూరు కాపు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అమర చందు కళ్యాణ మండపంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం జిల్లా కమిటీని ఎంపిక చేశారు. ఓదెల మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ కు మున్నూరు కాపు జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక కాగా ఎన్నికైన పత్రాన్ని మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు దేవయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల మహేందర్ మాట్లాడుతూ... మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి నా వంతుగా నేను కృషి చేస్తానని అన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వచనం

*మేడిపల్లి, ప్రభాతవార్త*



మండలంలోని కట్లకుంట గ్రామానికి చెందిన మామిడి రాజిరెడ్డి కుమారుడు వివాహం మేడిపల్లి మండల కేంద్రంలోని పీఎన్ఆర్ గార్డెన్స్‌లో జరిగింది. ఈ పెళ్లి వేడుకల్లో నూతన వధూవరులు అర్జున- పవన్ కళ్యాణలను జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కట్లకుంట, గుండ్లపల్లి, తొంబరావుపేట్ సర్పంచ్‌లు నారాయణరెడ్డి, సంపత్‌కుమార్, సత్తమ్మ-ధర్మారెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, ఎంపిటీసీ మకిలి దాసు, రైతు సమన్వయ సభ్యులు కుంట అంజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్ ఉద్యోగుల అవగాహన ర్యాలీ

*గోదావరిఖని, ప్రభాతవార్త:*

గోదావరిఖనిలోని స్థానిక పోస్టాఫీస్ ఉద్యోగులు శనివారం పట్టణంలో ర్యాలీ చేపట్టారు. ఈ నెల 9, 10న పోస్టల్ డైరెక్టరేట్ వారు అమృత్ పెక్స్ నిర్వహిస్తున్నారని, ఆ రోజుల్లో సుకన్య ఖాతా మహోత్సవ్ జరపాలని నిశ్చయించారని, నేటి నుంచి ఈ నెల 9 వరకు గోదావరిఖని, ఎన్టీపీసీ, రామగుండం, అంతర్గాం, బసంతనగర్ తపాలా కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్స్ తెరవబడుతాయని గోదావరిఖని పోస్టల్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ మేరుగు శ్రీనివాస్ తెలిపారు. సుకన్య సమృద్ధి ఖాతా, బేటీ బచావో, బేటీ పడావో నినాదంతో అత్యధిక వడ్డీ 7.6శాతంను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యు.సతీష్, ఎం.సతీష్, పోచయ్య, క్రిష్ణ కుమార్, మహేష్, మహేందర్, వనిత, మేకల రాజేష్, మహ్మద్ ఖృషిద్ తదితరులున్నారు.

## మల్క రామస్వామి ఎంపిక పట్ల పలువురి అభినందనలు

*పాలకుర్తి, ప్రభాతవార్త:*



మండలంలోని కన్నాల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, ప్రస్తుత సర్పంచ్ భర్త అయిన మల్క రామస్వామి పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా ఎంపిక కావడం పట్ల మండలంలో పలువురు అభినందించారు. మల్క రామస్వామి గత కొన్ని సంవత్సరాల నుంచి కన్నాల గ్రామ పంచాయతీ అభివృద్ధికి సేవ చేస్తూనే జిల్లా వ్యాప్తంగా మున్నూరు కాపు కులస్థుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారాన్ని అంది స్తున్నాడని పలువురు మున్నూరు కాపు నేతలు అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో మల్క రామస్వామి ఆధ్వర్యంలో మండలంలో మున్నూరు కాపులకు మరింత గుర్తింపు వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## షాట్ సర్క్యూట్‌తో పత్తి దగ్ధం

*ముత్తారం, ప్రభాతవార్త:*



ముత్తారం మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన సోమిశెట్టి రాజయ్యకు చెందిన పత్తి దగ్ధం అయ్యింది. శనివారం గ్రామంలో జెసిబి మిషన్‌తో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు చేపడుతున్న క్రమంలో అక్కడే ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌కు జెసిబి తగలడంతో రాజయ్య ఇంట్లో షాట్ సరూ ్క్యట్ అయ్యి సుమారు 10 క్వింటాళ్ల పత్తి దగ్ధం అయ్యింది. అయితే ఈ ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో చుట్టూ పక్కల వారు గమనించి, మంటలను ఆర్పివేశారు. అప్పటికే 10 క్వింటాళ్ల పత్తితోపాటు ఇంట్లోని గృహోపకరణాలు కాలిపోయాయి. సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు వాపోయాడు. షాట్ సరూ ్క్యట్‌తో నష్టపోయిన రైతు రాజయ్యను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## గోదావరిఖనిలో ఆగని భూ మాఫియా ?

### - రాత్రికి రాత్రే నిర్మాణం ? - మరునాడు రాత్రి నేల మట్టం

### - ఎవరీ మాఫియా లీడర్ ?

*గోదావరిఖని, ప్రభాతవార్త:*



గోదావరిఖని పట్టణ నడిబొడ్డున ఉన్న మున్సిపల్ కూరగాయల మార్కెట్‌లో భూ మాఫియా చొరబడుతుంది. ఈ మున్సిపల్ మార్కెట్ దాదాపు రెండు దశాబ్దాల క్రితం ప్రారంభం అయ్యింది. మరి ఎందుకో ఏమో ఇటీవల కాలంలో భూ మాఫియాల కన్ను పడినట్లుయింది. రెండు రోజుల క్రితం వరకు బాగానే ఉంది. మరునాడు తెల్లవారుజామున చూసే సరికి అక్కడ దారిని మూసివేసి రాత్రి రెండు గంటల తరువాత అక్రమ కట్టడం జరిగింది. ఆ తరువాత మరుసటి రోజు తెల్లవారే సరికి కూల్చివేశారు. రెండు అర్ధరాత్రి జరుగడం విచిత్రంగా ఉంది. ఇంకా ఎవరీ మాఫియా లీడర్ అని ప్రజలు ఉత్సాహంగా చూస్తున్నారు.

# కోరుట్ల వార్త

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అల్గునూర్ క్రాస్‌రోడ్‌లో పెట్రోల్ బంక్ దగ్గర గుర్తు తెలియని వ్యక్తి శనివారం పడిపోయి ఉన్నాడు. స్థానికులు



గమనించి 108కు సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది కరీంనగర్ ప్రభుత్వ హస్పటల్ తర లించారు. వైద్యులు పరిశీ లించి అప్పటికే చనిపోయాడని నిర్ధారి ంచారు. మృతదేహాన్ని ఆసుపత్రి మార్చురీలో ఉంచారు. మృతుడు చామ నఛాయ రంగు ఎత్తు 5 అడుగుల 5 ఇంచులు ఉన్నాడని తెలిపారు. గోధుమ కలర్ షర్ట్ పాయింట్ ధరించి ఉన్నాడని పేర్కొన్నారు. ఆసుపత్రి వైద్యులు ఇచ్చిన సమాచారం మేరకు ఎల్ఎండీ ఎస్ఐ కేసు నమోదు చేశారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.

## సుందిళ్ళ గ్రామ కార్యదర్శిగా గుమ్ముల మల్లేషం

*మంథని,ఫిబ్రవరి04,ప్రభాతవార్త*




రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామ కార్యదర్శిగా శనివారం గుమ్ముల మల్లేషం విధుల్లో చేరారు. వివరాల్లోకి వెళ్ళితే ప్రసుతం మండలంలోని సుందిళ్ల గ్రామ కార్యదర్శిగా పనిచేస్తున్న సిహెచ్.శిరీష ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఈక్రమంలో ఇక్కడికి భూపాల్‌పల్లి జిల్లాలో పనిచేసిన గుమ్ముల మల్లేషం పెద్దపల్లి జిల్లాకు అలాట్ కావడంతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులతో సుందిళ్ళ గ్రామ నూతన కార్యదర్శిగా గుమ్ముల మల్లేషం వచ్చారు. ఈక్రమంలో ఆయన శనివారం విధుల్లో చేరారు.

**బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి సన్మానం....**

అదే విధంగా మండలంలోని సుందిళ్ల గ్రామ కార్యదర్శిగా శనివారం వరకు పనిచేసిన సిహెచ్.శిరిష బదిలీపై ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామ కార్యదర్శిగా వెళ్తున్న క్రమంలో మండలంలోని అన్నిగ్రామల కార్యదర్శులు ప్రజాపరిషత్తు కార్యలయం ఆవరణలో శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమంలో అన్నిగ్రామాల కార్యదర్శులున్నారు.

## ఓసిపి 5 బ్లాస్టింగ్‌లపై హైకోర్టులో రిట్ పిటిషన్

*గోదావరిఖని, ప్రభాతవార్త:*



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5 ప్రాజెక్ట్‌లో జరుగుతున్న బ్లాస్టింగ్‌లపై సామాజిక వేత్త మద్దెల దినేష్ హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. ఈ మేరకు ఈ కేసును కోర్టు స్వీకరించినట్లు మద్దెల దినేష్ తెలిపారు. ఓసిపి 5 పేలుళ్లతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్న అధికారులు, స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని, ఫిర్యాదు చేసిన క్రమంలో అధికారులు కేవలం తనిఖీ పేరిట తూతూ మంత్రంగా విచారణ చేపడుతున్నారని అన్నారు. ఈ క్రమంలో తాను, రేణికుంట్ల నరేందర్, స్థానిక యువకులతో కలిసి కోర్టులో రిట్ పిటిషన్ వేసినట్లు తెలిపారు. ఈ మేరకు చీఫ్ జస్టిస్‌లు ఉజ్జల్ భూయాన్, ఎన్.తుకారం ఈ కేసు సోమవారం ఫస్ట్ డివిజన్ బెంచ్ విచారణ చేపట్టనున్నారని, ఇందులో సింగరేణి సంస్థను, పిసి పటేల్ కంపెనీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర, కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డులను పార్టీగా చేయడం జరిగిందని తెలిపారు. మన ప్రాంతాన్ని మనమే కాపాడుకోవాలని, అధికారులను, ప్రజాప్రతినిధులను నమ్ముకుంటే కొంపలుకొల్లేరు అయ్యేలా ఉన్నాయని, దీనిపై ముఖ్య ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం సిగ్గుచేటని మద్దెల దినేష్ విమర్శించారు.

జగిత్యాల వార్త

# ప్రతి గ్రామంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమం చేపట్టాలి

**-టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ప్రతి గ్రామంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమం చేపట్టాలని కార్యకర్తలు గడపగడపకు వెళ్ళి గతంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలని టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు తెలిపారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు, ఉత్తర తెలంగాణ సేవాదళ్ అధ్యక్షుడు ముస్తక్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ముస్సుర్‌లు హాత్ సే హాత్ జోడో కరపత్రాలను, గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈమేరకు జువ్వాడి మాట్లాడుతూ ఎఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు ఈనెల 6నుండి హాత్ సేహాత్ జోడో కార్యక్రమంలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్ అనే కార్యక్రమంలో కార్యకర్తలు గడపగడపకు వెళ్ళి గతంలో కాంగ్రెస్ చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి అవగాహన కల్పించాలన్నారు.



దేశంలో రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర విజయవంతమయ్యిందని ఇప్పుడు రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్ర మొదలుకాబోతుందని రేవంత్‌రెడ్డికి మద్దతుగా ప్రతి గ్రామంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు ఎత్తిచూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను విస్మరిస్తుందని రైతులకు ఋణమాఫీ చేస్తానని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయాలేదన్నారు. మరోవక్క నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారాని తెలిపారు. అనంతరం ఉత్తర తెలంగాణ సేవాదళ్ అధ్యక్షుడు ముస్తక్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ముస్సుర్‌లు నూతనంగా ఎన్నికైన జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు ఆంది మారుతి, మెట్‌పల్లి పట్టణ టూవీలర్ మెకానిక్ అధ్యక్షుడు బూస రాజేశ్వర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మండలా ధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, నాయకులు లింగారెడ్డి, తిరుమల గంగాధర్, అల్లూరి మహేందర్‌రెడ్డి, లింగారెడ్డి, సత్య నారాయణ, నయిం, సాయి, ఎంపిటిసి లక్ష్మారెడ్డి, ఇల్లెందుల రాజు , మహిపాల్, తిరుపతిరెడ్డి, రాంప్రసాద్, లక్కిడి నర్సక్క, ఆంది భవితరాణి, జెట్టి లక్ష్మణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శనివారం కిమలాట పల్లెలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీడీవో వేణుగోపాలరావు జూలపల్లి వైద్యాధికారి సంపత్‌రెడ్డిలు సందర్శించి శిబిరంలో ఏర్పాట్లను పరిశీలించి రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. కల్పించి ప్రతిజ్ఞ చేయిపించారు.అంగన్వాడీ సెంటర్ అందుతుందా లేదా అని తెలుసుకున్నారు.పరిశీలించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్

**- కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సోదరులకు భరోసా కల్పిస్తుందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. శనివారం నగర పాలక సంస్థ పరిధిలోని 22వ డివిజన్‌లో టిఆర్ఎస్ పార్టీకి చెందిన మహమ్మద్ అనే నాయకుడు ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వెనుక బడిన వర్గాల ప్రజలకు అన్ని సమయాలలో సహాయ, సహకారాలు అందిస్తుందని రాజ్‌ఠాకూర్ అన్నారు. అలాగే ముఖ్యంగా ముస్లిం, మైనారిటీ సోదరులకు అన్ని విధాలుగా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేస్తుందని అన్నారు. పార్టీలో చేరిన మహమ్మద్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కోరారు. కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కార్పొరేటర్ బొంతల రాజేష్, కార్పొరేటర్ ముస్తాఫా, మహిళా కార్పొరేటర్ గాదం విజయానంద్, సీనియర్ నాయకులు గాదం నందుతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.

## ఇసుక క్వారీ పనులను నిలిపివేయాలని తహశీల్దార్‌కు వినతి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని మానేరు నది పరివాహక ప్రాంతం నుండి ప్రభుత్వం నుండి ఇసుక రీచ్‌లు మంజూరైన నేపథ్యంలో ఇటీవల నేషనల్ ట్రిబ్యునల్ తీర్పు మేరకు ఇసుక క్వారీ రీచ్‌లను నిలిపి వేయాలని శనివారం జమ్మికుంట మాజీ మార్కెట్ ఛైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి మండల తహశీల్దార్ రాజయ్యకు వినతి పత్రం అందజేశారు.

మానకొండూర్

## పిహెచ్‌సి వైద్యులు కిరణ్

మానకొండూర్, ప్రభాతవార్త :



క్యాన్సర్ వ్యాధిని మొదటి స్టేజీలో గుర్తిస్తే వ్యాధి నయమవుతుందని మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కిరణ్ అన్నారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్యాన్సర్ డే సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భగా వైద్యులు కిరణ్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి ప్రాణాంతకమైందన్నారు. క్యాన్సర్ వ్యాధి పొగాకు, గుట్కా వంటి పదార్థాలను తీసుకోవద్దన్నారు. క్యాన్సర్ వాధిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆంజనేయరావు, డాక్టర్ అభినయ్, సిహెచ్‌ఓ రాజునాయక్, వైద్యసిబ్బంది, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ప్రభుత్వ పాఠశాలలకే పిల్లలను పంపించాలి**

**ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవాజ్ఞులైన ఉపాధ్యాయులు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం సంగంపెల్లి గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో 21 లక్షలతో పూర్తయిన ఆధునీకరణ పనులను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి ఛైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,సర్పంచ్ మల్లవ్వ, మల్లయ్య, నాయకులు రాజేశ్వరరెడ్డి,అంజన్న,మోహన్ రెడ్డి,గంగాధర్, తిరుపతి, మహేష్,ఎంపిడిఓ రాజేశ్వరి,ఎంపివో రవి బాబు,ఎంఈఓ గాయత్రి, డిఈ మిలింద్,ఎఈ రాజమల్లయ్య,ఎస్ఎంసి ఛైర్మన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సు ఆటో ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

వెల్గటూర్,ప్రభాతవార్త :



ఆర్టీసి బస్సు,ఆటో ఢీకొని ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన వెల్గటూర్ మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది.పోలీసుల వివరాలు ప్రకారం టిఎస్ 21 టి 0678 నంబర్ గల ఆర్టీసి బస్సు వెల్గటూర్ నుంచి జగిత్యాల వైపు వెళ్తుండగా నూతన రైస్‌మిల్ సమీపంలో ఎదురుగా వస్తున్న ఎపి 15 టిసి 0729 ఆటో అదుపుతప్పి ఢీకోనడంతో ఆటో డ్రైవర్ క్యాతం చంద్రమౌళితో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న చెన్న అర్జునకు తీవ్ర గాయాలయ్యాయి.సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ నరేష్ కుమార్ వీరిని చికిత్స కోసం అంబులెన్స్‌లో జగిత్యాల ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో ఆటో డ్రైవర్ చంద్రమౌళి మృతి చెందినట్లు తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ మూడవ వార్డు మహాలక్ష్మి నగర్‌కు చెందిన ఓ.లక్ష్మికి



ప్రమాదవశాత్తు ఒక కాలు చేయి కోల్పోగా తీవ్ర మనోవేదనకు గురవుతూ కృత్రిమ అవయవాల ఏర్పాటు నిమిత్తం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఉండగా స్థానిక నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ ఆసుపత్రిలో కృత్రిమ అవయవాల నిమిత్తం రూ.3 లక్షల ఎల్ఓసిని శనివారం లక్ష్మికి వారి కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,మున్సిపల్ ఇంచార్జీ ఛైర్మన్ గోలి శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్ చదువుల తిరుపతమ్మ, కోటేశ్వర్, నాయకులు, దావ సురేష్, నాగయ్య,సుధాకర్,గిరి,భిక్షపతి,నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో గీతాకార్మికుల సంక్షేమం కొరకు ఆరువేల కోట్లు కేటాయించాలి

**-- రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సర్వాయి పాపన్న మోకుదెబ్బ( గౌడ సంఘం) జక్కే వీరస్వామి గౌడ్**

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలో దాదాపు ప్రభుత్వ లెక్కల ప్రకారం 4366 గీతా కార్మిక సహకార సొసైటి లు ఉన్నాయని, 3709 టిఎఫ్‌టి లైసెన్స్ ఉన్నాయని రాష్ట్రంలో ఈ వృత్తి ద్వారా 2,18,107 మంది కుటుంబాలను పోషించుకుంటున్నారని రాను రాను గీతా కార్మికుల కల్లు మద్యపాన ప్రియులు తాగే పరిస్థితి లేదని ఊరూరా బెల్ట్ షాపులతో మద్యం ఏరులై పారుతోందని గీతా కార్మికుల బ్రతుకులు రోడ్డుపాలు అయ్యే పరిస్థితి ఉందని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సర్వాయి పాపన్న మోకుదెబ్బ( గౌడ సంఘం) జక్కే వీరస్వామి గౌడ్ అన్నారు. ఇప్పటికైనా గీతా కార్మికుల సంక్షేమం కోసం సిఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపి ఈ బడ్జెట్ సమా వేశాల్లో ఆరువేల కోట్లు రూపాయలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో నీరా కేఫ్‌తో పాటు అన్ని జిల్లా మండల గ్రామాల్లో గీతా కార్మికుల సహకారంతో నీరాకేఫ్ ఏర్పాటు చేస్తే కూల్ డ్రింక్‌లాగా ప్రజలు త్రాగుతారని దాని వల్ల ఆరోగ్యం కూడా బాగుంటుందని, అలాగే వృత్తి ప్రమాదాల్లో ఎంతో మంది గీతా కార్మికులు పిట్టల్లా రాలి పోతున్నారని, మరెందరో తీవ్ర గాయాల పాలవుతున్నారని, ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ



మోకులు ప్రభుత్వం అందించి ఆదుకోవాలని, అలాగే ఊరి పొలిమేరాలో తాటిచెట్లు ఎక్కాలంటే చాలా దూరం వెళ్ళాలని, పూర్తి సబ్సిడీతో ద్విచక్ర వాహనాలు అందించి ఆదుకోవాలని అన్నారు. గత 2 సంవత్సరాలుగా బాధితుల ఎక్స్‌గ్రేషియా పెండింగ్‌లో ఉన్నాయని త్వరగా ఇచ్చే ఏర్పాటు చేయాలని గ్రాములలో కల్లు అమ్ముకోవడానికి తాటి వనంలో గీతా కార్మికులకు రేకుల షెడ్డు నిర్మించి ఇవ్వాలని, గీతా కార్మికుల పిల్లలు ఇతర వ్యాపారాల్లో స్థిర పడటానికి చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకునేందుకు గ్రూప్‌ల్లోను మంజూరు చేయాలని, మద్యం షాపుల్లో 50 శాతం వాటా కేటాయించి గౌడ యువత ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా చూడాలని ఆయన కోరారు.

## బిసి జన గణన జరపాలని కోటి సంతకాల సేకరణ

మల్యాల, ప్రభాత వార్త:

బిసి జన గణన జరపాలని, బిసిలకు రిజర్వేషన్లను 27 శాతం నుండి 52 శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ బిఎస్‌పి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా



చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా శనివారం మల్యాల మండల కేంద్రంలో మండల బ్లాక్ చౌరస్తా వద్ద నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ పరిరక్షణ సమితి అధ్యక్షులు బొల్లి కిషన్, నియోజకవర్గ అధ్యక్షులు రవీందర్, బిఎస్‌పి మండల శాఖ అధ్యక్షులు మునుగూరి నివాస్, కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ తిదండి చిన్నజీయర్ స్వామిని కలిసిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ముచ్చింతల్‌లోని శ్రీశ్రీత్రిదండి చిన్నజీయర్ స్వామి ఆశ్రమంలో స్వామిని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు శనివారం కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే సమతా మూర్తి విరాట్ విగ్రహాన్ని సందర్శించారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.

## 4వ రోజు 9,10వ తరగతుల భాష పండితుల సహాయ నిరాకరణ

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పండిత, పిఈటి జెఎసి పిలుపు మేరకు 9,10వ తరగతుల భాష పండితుల సహాయ నిరాకరణ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జగిత్యాల జిల్లాలో మెట్‌పల్లి డివిజన్‌లో భాష పండితుల, పిఈటిల ఐక్య పోరాట సమితి జెఏసి ఆధ్వర్యంలో శనివారం 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం అంబేద్కర్ పార్క్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాష పండితులు మాట్లాడుతూ భాష పండితుల పోస్టులు గత 25సం.ల నుంచి ఎస్‌జిటి వేతనంతో స్కూల్ అసిస్టెంట్ విధులు నిర్వహించడం జరుగుతుంది. భాష పండితుల పోస్టులు అప్‌గ్రేడ్, చేయనందుకు స్కూల్ అసిస్టెంట్ హోదా కల్పించకపోవడం వల్ల 9,10వ తరగతుల భాష పండితుల సహాయ నిరాకరణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పండితుల జాబ్ చార్ట్ ప్రకారం 6,7,8తరగతులకు మాత్రమే బోధిస్తామని ముఖ్యమంత్రి భాష పండితులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని ప్రభుత్వం స్పందించి భాష పండితులకు స్కూల్ అసిస్టెంట్ హోదా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు అల్లకట్టు సత్యనారాయణ, ఏనుగందుల రాజేంద్ర ప్రసాద్, సుంచు ఆశోక్, జ్ఞానేశ్వర్, వేల్పుల స్వామి, శ్రీనివాస్, భరత్‌కుమార్, స్వామి, ఖాదీర్ నర్సయ్య, నవీన్‌కుమార్, జ్యోతి, రజిని, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేయాలి

మల్యాల, ప్రభాత వార్త:

రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ధ్యేయంగా ప్రతి కార్యకర్త



పనిచేయాలని, దానికనుగుణంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు పథకాలను ప్రతి ఇంటికి చేరేలా కార్యకర్తలు పాటుపడాలని మల్యాల మండలం బిజెపి ఇంచార్జీ దశరథ రెడ్డి అన్నారు. శనివారం మల్యాల మండలం బిజెపి ముఖ్య శ్రేణుల సమావేశం జరిగింది. గ్రామ పంచాయతీలకు అందిస్తున్న నిధులలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధుల వాటా గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండా బిజెపి బలోపేతంతో పాటు రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి బూత్ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు, మండల అధ్యక్షులు నేరెళ్ల శ్రావణ్, ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, ఎంపిటిసి సంఘం రవి, ముద్దుగంటి అనిత రాజిరెడ్డి, తాడకొండ రాజు, ఓబిసి మోర్చా అధ్యక్షులు కొక్కెర శ్రీనివాస్, ఎస్‌సి మోర్చా అధ్యక్షులు కొత్తూరి సందీప్, నియోజకవర్గం ఐటి సెల్ నాయకులు ఆనంద్, రమేష్, జనగాం రాములు, కుక్కల మధు, గంగాధర్, మహేష్, రాజు, సంకర్తి వేణు పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన బిజెపిని బలోపేతం చేయాలి

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



గ్రామగ్రామాన బిజెపిని బలోపేతం చేయాలని బిజెపి రా ష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్ తెలిపారు. శనివారం మండలంలోని కొత్తదాంరాజ్‌పల్లి గ్రామంలో బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రా ష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామగ్రామాన బూత్‌ల వారిగా బిజెపి బలోపేతం చేయాలని రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ నాయకులు సురభి నవీన్‌కుమార్, సుఖేందర్‌గౌడ్, సాతారం ఎంపిటిసి గున్నాల శ్రీనివాస్, నాయకులు దెశెట్టి భూమేష్, గుయ్య మల్లేష్, సుదగోని శ్రీనివాస్, ఎర్రలక్ష్మి, కావ్య, శక్తి కేంద్రాల ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నాలయంకు నిధులు కేటాయించాలని కాంగ్రెస్ ధర్నా

మల్యాల, ప్రభాత వార్త:



తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం అభివృద్ధి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, ఆలయ అభివృద్ధికి ఈ బడ్జెట్ లో 100 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండగట్టు వై జంక్షన్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.... ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల నిర్లక్ష్యానికి గురైన కొండగట్టు ఆలయంకు ప్రతి యేటా 100 కోట్లు కేటాయిస్తామన్నా సిఎం హామీ నెరవేరలేదని, ఇప్పటికి ఎనిమిదేళ్ళు గడుస్తున్నా 8 రూపాయలు ఇవ్వలేదని ఇటీవల జగిత్యాల సభలో ప్రకటించిన 100 కోట్లను రేపటి బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆలయానికి భక్తుల సంఖ్య రోజుకి పెరుగుతున్నజయంతి కార్యక్రమాలకు ఇతర రాష్ట్రాల నుండి కూడా పెద్ద సంఖ్యలో దీక్ష స్వాములు వస్తున్నప్పటికి ఇక్కడ వసతులు లేక అనేక భక్తులు అనేక అవస్థలు పడుతున్నారని, కొండగట్టు ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ అమలు చేసి ప్రత్యేకించి స్పెషల్ ఆఫీసర్ ని నియమించాలని అంతేకాకుండా కొండగట్టు టెంపుల్ డెవలప్‌మెంట్ ఆథారిటీ బోర్డును కూడా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, చొప్పదండి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యపు శంకర్, మండల శాఖ అధ్యక్షులు కంచర్ల లక్ష్మణ చారి, మాజీ ఎంపిటిసి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

రామస్వామి జన్మ నక్షత్రం రోజున మాఘమాసంలో పునర్వాసు నక్షత్రం పురస్కరించుకుని పట్టణంలోని కోదండ రామాలయంలో శనివారం వేకువజామున నుంచి స్వామి వారికి విశేషమైన అభిషేకం, అర్చనలు, విష్ణు సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పారాయణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రఘు, పోచయ్య, టిఎన్జీఓ సెక్రటరి శ్రీనివాస్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ గౌరవ డాక్టరేట్ అందుకున్న రాఘవపేట్ వాసి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

దేశంలోనే అత్యుత్తమ గౌరవ డాక్టరేట్‌ను తమిళనాడులోని ఊటిలో గ్లోబల్ హ్యూమన్ పీస్ యునివర్సిటి నుంచి ప్రభుత్వ చీఫ్ సెక్రటరి, ప్రముఖుల చేతుల మీదుగా మండలంలోని రాఘవపేట గ్రామానికి చెందిన మెండె శ్రీనివాస్ శనివారం అందుకున్నారు. ఈమేరకు శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యుత్తమ గౌరవ డాక్టరేట్ అందుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

# నాణ్యమైన బొగ్గుతో వార్షిక లక్ష్యాలు సాధించాలి

**- డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రాబోయే రెండు నెలల కాలంలో నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సాధించాలని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె.శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆర్జీ 2 ఏరియా కాన్ఫరెన్స్ హాల్‌లో ముఖ్య అధికారులతో ఆయన సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ముందుగా డైరెక్టర్ ఆపరేషన్స్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించి మొదటి సారి ఆర్జీ 2 ఏరియాకు వచ్చిన సందర్భంగా ఆయనను అధికారులు ఘనంగా సన్మానించారు. అనంతరం డైరెక్టర్ ఆర్జీ 2 ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓసిపి 3 కృషి భవన్‌లో ఉన్న వారిని ఆయన దర్శించుకున్నారు. తదనంతరం ఓసిపి 3 వ్యూపాయింట్ ప్రాజెక్ట్‌ను పరిశీలించారు. కార్యక్రమాల్లో ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్, ఎస్ఓటుజిఎం అబ్దుల్ సలీం, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గా ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పి.వి.రమణ, ఓసిపి 3 మేనేజర్ డి.రమేష్, ఫైనాన్స్ మేనేజర్ ధనలక్ష్మి భాయి, వకీలుపల్లి గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత తదితరులున్నారు.

## నూతన డైరెక్టర్‌ను సన్మానించిన ఐలి శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించి ఆర్జీ 2 ఏరియాకు వచ్చిన సందర్భంగా డైరెక్టర్ ఎన్‌వికె.శ్రీనివాస్‌ను టిబి జికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట కమిటీ సభ్యులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, బదావత్ శంకర్ నాయక్ ఉన్నారు.

## రక్తదానం చేసిన వికలాంగుడు

**- పలువురి అభినందనలు**

ముత్తారం, ప్రభాతవార్త.



సహాయ చారిటబుల్ ట్రస్ట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని వారి సంయుక్త ఆధ్వర్యంలో మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ముత్తారం మండలంలో సీతంపల్లికి చెందిన వార్డు సభ్యుడు, దివ్యాంగుడు మామిడి సంపత్ కుమార్ శనివారం రక్తదానం చేశారు. వికలాంగుడు అయినప్పటికీ మామిడి సంపత్ రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంథని ఆర్డీఓ కె.వీరబ్రహ్మచారి మామిడి సంపత్‌ను అభినందిస్తూ బ్లెడ్ డొనోర్‌గా పత్రాన్ని అందించారు. మామిడి సంపత్‌ను ఆదర్శంగా తీసుకొని ఆపదలో ఉన్న వారికి కోసం ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇల్లెందు కిషోర్‌బాబు, రావికంటి సతీష్, తక్కెగారి కిట్టన్న, మాచిడి మోహన్ గౌడ్, వీరశంకర్, కమ్మగోని రవి కుమార్, బుద్దార్తి సతీష్, బొడ్డు సతీష్, కొమురోజు సురేష్, ఐతు దేవిడ్, కంది రవి, వేణు తదితరులున్నారు.

## సర్పంచ్ కొండయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ రసమయి

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని లలితాపూర్ గ్రామ సర్పంచ్ మ్రి కొండయ్య భార్య వనజ అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. రాష్ట్ర సాంస్కృతిక సారధి ఛైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయిబాలకిషన్ సర్పంచ్ కొండయ్యను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, అన్నారం సర్పంచ్ బొట్ల కిషన్, బిఆర్ఎస్ నాయకులు వీరేశం, పురం అనిల్, నల్లంగి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి చేతి సంచుల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కౌన్సెలర్ బొంకూరి భాగ్యలక్ష్మి సురేందర్ చేతి సంచులను శనివారం పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ నిషేధం కోసం చేతి సంచులు కావాలని కెసిఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను తాము కోరగా, స్పందించిన ఆయన చేతి సంచులను పంపారని తెలిపారు. ఈ మేరకు చేతి సంచులను ఇంటింటికి అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవా దళం జిల్లా అధ్యక్షుడు దండె వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ల కాంతయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, పెద్దపల్లి మండల కెసిఆర్ షేవా దళం అధ్యక్షులు షకీల్, సల్మాన్ పాషా, హఫీజ్ మంజర్ ఖాద్రీ మొల్సాబ్ తదితరులున్నారు.

## బల్మూరిని విడుదల చేయాలని కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



అరెస్ట్ చేసిన బల్మూరిని వెంటనే విడుదల చేయాలని శనివారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతూ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బల్మూరి వెంకట్‌ను అరెస్ట్ చేయడాన్ని మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో రన్నింగ్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులను మెయిన్స్‌కి అర్హత కల్పించాలని, అలాగే ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల నిధులను విడుదల చేయాలని, నిరుద్యోగులకు 4 సంవత్సరాల నిరుద్యోగ భృతితో పాటు ప్రభుత్వ అన్ని శాఖలలో ఉన్న ఉద్యోగ ఖాళీలను ఈ బడ్జెట్‌లో ప్రవేశ పెట్టాలని శుక్రవారం డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు అదుపుకొని అక్రమంగా అరెస్ట్ చేసి 24 గంటలు కావస్తున్నా బల్మూరి వెంకట్ ఆచూకీని ఇటు ప్రభుత్వం అటు పోలీసులు గానీ తెలుపక పోవడాన్ని ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనంగా భావిస్తూ కేసీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేసి తమ నిరసనను తెలిపామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆచూకీ తెలిపి బల్మూరిని విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కళ్ళెం తిరుపతిరెడ్డి, వర్కుటి మధన్‌రావు, మంకు ఐలయ్య, మ్రి వీరారెడ్డి, సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకులు దంసాని కిరణ్, చతల్ల మధు, ఉమ్మగోని అజయ్, మంద విష్ణు తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో మిరాల రాజు ఇళ్లు పూర్తిగా దగ్ధం అయ్యింది. కాగా వారి పిల్లలు చదువుతున్న కంఫర్ట్ గ్రామర్ స్కూల్ యాజమాన్యం చలించి యాజమాన్యం 5వేల రూపాయలు, ఉపాధ్యాయులు, పిల్లలు 6500 రూపాయలు, పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు, స్నేహితులు 23,900 రూపాయల మొత్తం 35,400 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. శనివారం సర్పంచ్ కటకం రవి ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయాన్ని అందించినట్లు పాఠశాల యాజమాన్యం ఆర్నకొండ వినయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సౌమ్య, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## నేడు నంది మేడారంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

నేడు నంది మేడారంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టును రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రారంభిస్తారని ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి ఎం.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 11.30గంటలకు ధర్మారం మండలంలోని నంది మేడారంలో జూనియర్ సివిల్ జడ్జిఉ కం జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఉంటుందని, ఈ ప్రారంభోత్సవానికి హైకోర్టు జడ్జిలు జస్టిస్ వి.నవీన్ రావు, ఎన్.వి.శ్రవణ్ కుమార్‌లతోపాటు ఇతర హైకోర్టు జడ్జిలు పాల్గొంటారని ఆయన వివరించారు.

## మున్నూరు కాపులు రాజకీయంగా మరింత బలోపేతం కావాలి

**- కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మున్నూరు కాపులు ఎక్కడ సమస్య వచ్చినా రాష్ట్రంలోని కాపు బిడ్డలంతా ఒక్కటై ఎదురించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కల్యాణ మండపంలో శనివారం జరిగిన పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. పార్టీలకు అతీతంగా మున్నూరు కాపులు రాజకీయంగా మరింత బలోపేతం కావాలని అన్నారు. ప్రస్తుతం చట్ట సభల్లో అనుకున్నదాని కంటే కొంత మేరకు తక్కువ ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ రాబోయే రోజుల్లో రాజకీయాలను శాసించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాజకీయాలతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరి శంకర్, రాష్ట్ర యూత్ కన్వీనర్ స్వామి వివేక్ పటేల్, ఉపాధ్యక్షుడు ఎల్.రాజయ్య, జిల్లా గౌరవ అధ్యక్షుడు అమిరిశెట్టి రామస్వామి, తూముల శ్రీనివాస్, నాయకులు ఆకరి సత్యం, ఆకుల కిరణ్, గా ఓల్ల స్వామి, కొమిరిశెట్టి సత్యనారాయణ, కొమిరిశెట్టి శ్రీనివాస్, పూదరి చంద్రశేఖర్, ధరణి సతీష్, తూముల మహేష్ తదితరులున్నారు.

# వ్యవసాయానికి విద్యుత్ కోతలపై భగ్గుమన్న జమ్మికుంట బిజెపి శ్రేణులు

- కొత్తపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట భారీ ధర్నా
- 24 గంటల విద్యుత్ ఏమైంది....?
- అప్రకటిత విద్యుత్ కోతలతో పంటలు ఎండే పరిస్థితి
- 24 గంటల విద్యుత్ పంపిణీ చాత కాకపోతే క్షమాపణ చెప్పండి
- వ్యవసాయానికి కోతల సమయాన్ని ప్రకటించండి
- ధర్నాలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** వ్యవసాయానికి కేసీఆర్ ప్రభుత్వం కోతలు విధించడం పట్ల జమ్మికుంట బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. కేసీఆర్ ప్రభుత్వ విద్యుత్ విధానాన్ని నిరసిస్తూ హుజురాబాద్ నియోజకవర్గం బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట పరిధిలోని కొత్తపల్లి సబ్ స్టేషన్ ఎదుట భారీ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయ రంగంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. వ్యవసాయానికి విద్యుత్ కోతలను విధిస్తూ రైతుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆయన మండిపడ్డారు. తెలంగాణ వ్యాప్తంగా 24 గంటల విద్యుత్ రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అని గొప్పలు చెపుకున్న కేసీఆర్ నేడు వ్యవసాయ రంగానికి కరెంటు కోతలు ఎందుకు పెడుతుందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో త్రీఫేస్ సరఫరాపై నియంత్రణ విధించి 24 గంటల విద్యుత్ సింగిల్ ఫేస్ ద్వారా సరఫరా చేసి విద్యుత్ వినియోగదారులకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ ను పంపిణీ చేయలేని స్థితికి కేసీఆర్ సర్కార్ రావడం సిగ్గుచేటని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన విద్యుత్ పాపం నేడు ప్రజలకు, రైతులకు శాపంగా మారాయన్నారు. ముఖ్యంగా కేసీఆర్ ప్రభుత్వం విధిస్తున్న కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమయపాలన లేకుండా అప్రకటిత కోతలతో రైతాంగం పంటలను కాపాడుకోవడానికి అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగానికి రైతులకు విద్యుత్ సరఫరా సక్రమంగా చేయకపోవడంతో పంటలు పండే పరిస్థితి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాల్సిన బిఆర్ఎస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. 24 గంటల విద్యుత్ హామీపై రైతులకు కేసీఆర్ ప్రభుత్వం క్షమాపణ కోరి, అప్రకటిత కోతలకు స్వస్తి పలికి, వ్యవసాయానికి సమయపాలన విధించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే బిఆర్ఎస్ నేతలు విద్యుత్ సరఫరా విషయంలో చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్ నాయకులకు అవగాహన లేకుండా రాజకీయ పబ్బం గడుపుకోవడానికి అను నిత్యం బిజెపి పై, బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పై పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలకు దమ్ముంటే 24 గంటల విద్యుత్ సరఫరా పై చర్చకు సిద్ధం కావాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు ఎవరు లేక పోవడంతో బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసి మోత్కులగూడెం చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, జిల్లా కార్యలయ కార్యదర్శి మాద్దుల ప్రవీణ్, నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యం రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఇల్లందకుంట మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, హుజురాబాద్ మండల అధ్యక్షులు రాముల కుమార్, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, ఆకుల రాజేందర్, తిరుపతి, శీను, తూర్పాటి రాజు, మల్యాల సర్పంచ్ గురుకుంట్ల సాంబయ్య, ఇల్లందకుట సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి, భోగంపాడు సింగిల్ విండో చైర్మన్ కల్లెం సత్యనారాయణ రెడ్డి, ఎండి. షఫీ, ఇటుకాల స్వరూప, రాజ్‌కుమార్, రమణారెడ్డి, సురేందర్, ఈశ్వర్, వినయ్, కొండాల్ రెడ్డి, దేవేందర్ రావు, ఠాకూర్ రాజేష్, వెంకటేష్, రమేష్, ప్రశాంత్, రమేష్, స్వామి, బాల్ రెడ్డి, రాజేందర్, తిరుపతి రెడ్డి, భిమెరి కిషన్, అనిల్, రాజ్ కుమార్, తిరుపతి, రాము, సునీల్, మల్లిఖార్జున్, ఠాకూర్ రాకేష్, అన్నపూర్ణ, రవి, విజేందర్, ఐలయ్య, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు దేశాయిపల్లికి ఎమ్మెల్సీ రాక

**వీణవంక, ప్రభాత వార్త:** నేడు దేశాయిపల్లిలో జరిగే గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట కు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హాజరు అవుతున్నట్లు ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఫోటోరైటప్ :04మానకొండూర్02

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- మానకొండూర్ ఎమ్మెల్యే రసమయిబాలకిషన్



**మానకొండూర్, ప్రభాతవార్త :** పల్లెల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర సాంస్కృతిక సారధిచైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయిబాలకిషన్ సూచించారు. శనివారం మండలంలోని అన్నారం గ్రామపంచాయితీ భవనం నిర్మాణం కోసంరాష్ట్ర ప్రభుత్వం రూ.20లక్షలు మంజూరు చేసింది. నూతన గ్రామపంచాయితీ భవనం నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ నూతన భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ బొట్ల కిషన్, బిఆర్ఎస్ మండల నాయకులు పురం అనిల్, పడికంటి వీరేశం, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్ట రిత్యా చర్యలు

- తల్లిదండ్రుల కలల సాకారం చేయాలి
- ప్రేమ పెళ్లి అంటూ మోసపోవద్దు - పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్ట రిత్యా చర్యలు ఉంటాయని పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ హెచ్చరించారు. రామగుండం సిపి రెమా రాజేశ్వరీ ఆదేశాలతో డిసిపి వైభవ్ గైక్వాడ్, పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్ పర్యవేక్షణతో పెద్దపల్లి పోలీసు ఆధ్వర్యంలో విద్యార్థినీలకు ప్రేమ, ఆత్మహత్యలు, సోషల్ మీడియా హరాస్మెంట్, బ్లాక్ మెయిల్, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, ఫోక్సో చట్టాలు, మాదకద్రవ్యాల వినియోగం, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, అమ్మాయిలపై వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు తదితర అంశాలపై యువత పాటించాల్సిన జాగ్రత్తలపై పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని నందన గార్డెన్స్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీలు నేటి కాలంలో ప్రేమ పేరుతో మోసపోవడం, ఆత్మహత్య చేసుకోవడం, సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైందని, చాలా మంది సోషల్ మీడియాకు అలవాటు పడి సమయాన్ని వృథా చేస్తున్నారని, భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని అన్నారు. వీటిపై దృష్టి మరల్చుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని, ప్రేమపెళ్లి అంటూ మోసపోవద్దని చెప్పారు. పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్ మాట్లాడుతూ యుక్త వయస్సులో పిల్లలకు ప్రేమకు, ఆకర్షణకు తేడా తెలియడం లేదని, తాత్కలిక ఆనందాలు, స్నేహితుల ముందు గొప్ప అనిపించుకోవడాలు, సినిమాల్లో చూపిన ప్రేమ సన్నివేశాలు జీవితంలోనూ నిజమని నమ్మడాలు జరుగుతున్నాయని తెలిపారు. అపరిచితులను నమ్మి ప్రేమలో పడి మోసపోవద్దని, ఈ క్రమంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో సిఐలు ప్రదీప్ కుమార్, అనిల్ కుమార్, ఇంద్రసేనా రెడ్డి, ఎస్ఐ రాజేష్, గాయత్రి, కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, గాయత్రి వికాస్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పీఆర్‌బియం కళాశాల వార్షికోత్సవ వేడుకలు



**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని పోతని భూమయ్య ఫంక్షన్ హాల్‌లో పీఆర్ బియం జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు మాట్లాడుతూ నేటి యువత పెడదోవ పట్టకుండా 25సంవత్సరాల వచ్చేవరకు కష్టపడతే మిగితా 75సంవత్సరాలు సంతోషంగా జీవించవచ్చన్నారు. టీనేజ్‌లో ఆకర్షణకు గురై ప్రేమలో పడడం, మోస పోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. సోషల్ మీడియాకు బానిక కాకుండా చదువుపై దృష్టి పెట్టి రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్, పలు విద్యాసంస్థల నిర్వాహకులు తుమ్మనపల్లి సత్యనారాయణ, ఎక్కల్‌దేవి బాలాజీ దామోదర్, ఎం.ఏ.బారీ, బండి మహదేవ్, గుజ్జేటి వెంకటేష్, వెంకటసిద్ధార్థ, డైరెక్టర్లు గంగారెడ్డి, క్రిష్ణప్రసాద్, పోతని నవీన్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

- మెడికల్ ఆఫీసర్ డా: ధర్మనాయక్




**చిగురుమామిడి, ప్రభాతవార్త:** ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా శనివారం రోజున చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, వివిధ గ్రామాలతో బాటు పలు పాఠశాలల్లో విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తతో బాటు అవగాహన కల్పించినట్లు మెడికల్ ఆఫీసర్ డా: ధర్మనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో డా: ధర్మ మాట్లాడుతూ రోజు రోజుకు అసంక్రమిత (ఎన్‌సీడీ) వ్యాధులు పెరగడంతో క్యాన్సర్ మహమ్మారి కూడా పెరుగుతుందని, వాటిని అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ధూమపానం, మద్యపానం, గుట్కా, అంబర్ నమలడం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రతి రోజు కనీసం గంటసేపు వ్యాయామం, యోగా లాంటివి చేయాలన్నారు. బరువు తగ్గటం, అలసట, నొప్పి, రక్తస్రావం వంటి లక్షణాలు ఉంటే, క్యాన్సర్ టెస్టులు చేయించుకోవాలని, మాంసహారం తీసుకోవడం తగ్గించి, తాజా పండ్లు, కూరగాయలు ఎక్కువ తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పొలం యజమానిని చితకబాదిన ఇసుక సూపర్‌వైజర్లు

**- కొడుకును చూసి తట్టుకోలేక వృద్ధ తండ్రి హఠాన్మరణం**

**- మృతునికి 2లక్షలు వెలకట్టిన ఇసుక క్వారీ యాజమాన్యం**



**సుల్తానాబాద్, ప్రభాతవార్త :** అక్రమ ఇసుక రవాణా వలన తన పంటపొలం దుమ్ముతో పూర్తిగా పొలం అక్కరకు రాకుండా పోతుందని మండలంలోని తోగార్రాయి ఇసుక క్వారీ యాజమాన్యానికి సూపర్‌వైసర్లకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా క్వారీ వారు పట్టించుకోక పోవడంతో రైతు చేసేదేమి లేక తనపొలం వైపు వెళ్లే లారీలను రోడ్డుపై నిలదీసినందుకు రైతు చంచు శ్రీనివాస్‌ను క్వారీ సూపర్‌వైసర్లు ఇష్టం వచ్చినట్లు చితకబాదారు. తన కుమారుడు శ్రీనివాస్‌ను చితకబాదటాన్ని చూసి తండ్రి అడ్డుకోగా కనకయ్యను సైతం దుర్భాషలాడుతూ కొట్టారు. తట్టుకోలేని తండ్రి కనకయ్య శ్రీనివాసును ఇంటికి తీసుకెళ్లాడు. తీవ్ర మనస్థాపంతో తన కుమారుడిని ఇంటికి తీసుకువెళ్లాడు. ఇంటికి వెళ్లాక కనకయ్య ఆకాలంగా గుండెపోటుకు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయి మృతిచెందాడు. కనకయ్య మృతికి ఇసుక క్వారీ యాజమాన్యం, సూపర్‌వైజర్లు కారణమని పలువురు ఆరోపించారు. యాజమాన్యం, సూపర్‌వైజర్లపై కేసు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. కాగా కనకయ్య మృత దేహానికి 2లక్షల రూపాయలు ప్రాణం విలువ కట్టి చేతులు దులుపుకున్నారు.

# సెస్ డైరెక్టర్‌కు సన్మానం



**చందుర్తి, ప్రభాతవార్త :** ఇటీవల గెలుపొందిన సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావును చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో పురగిరి క్షత్రియ పెరిక సంఘం ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. అలాగే రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, చందుర్తి సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతరాజు నగేష్, సర్పంచ్ దుమ్మ ఆనంద్, ఎంపిటిసి సభ్యులు వనజ, రైతు సమన్వయ కమిటీ సభ్యులు లింగాల మల్లయ్య, సెస్ గ్రామ సభ్యులు తిప్పని రాజయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాసన సభ్యులు ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు తీర్చడానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం అధ్యక్షులు పోతరాజు తిరుపతి, చింతం దేవయ్య, తిప్పని నరసయ్య, బొడ్డు భూమయ్య, బొడ్డు రాజేశం, తిప్పని నారాయణ, తిప్పని అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటలపై సస్యరక్షణ చర్యలు చేపట్టాలి వ్యవసాయ శాస్త్ర వేత్తలు శ్రీధర్ శ్రవణ్

**ఎలిగేడు,ప్రభాతవార్త :** రైతులు వరి పంట సాగులో నీటి యాజమాన్య పద్దతి అవలంబించి అధిక దిగుబడులు సాధించవచ్చు అని వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీధర్,శ్రవణ్ కుమార్‌లు అన్నారు. శనివారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్,దూళికట్ట రైతు వేదికలో సో అండ్ రిప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వరి సాగులో మెలకువలు వ్యవసాయ మార్పులపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు మొదట భూసార పరీక్షకు అనుకూలంగా ఉండే పంటలను ఎన్నుకొని సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. సాగులో అధిక నీరు వాడకం వల్ల మొక్కకు నష్టం జరుగుతుందని రైతులు తెలుసుకోవాలని సూచించారు. నీటి యాజమాన్య పద్ధతులతో పాటు సేంద్రీయ ఎరువులు వాడటం వల్ల అధిక దిగుబడులు పొందవచ్చని శాస్త్రవేత్తలు సూచించారు. వరి సాగులో చీడపీడల వ్యాప్తి ఆయిల్ ఫామ్ సాగుపై ఎలిగేడు వ్యవసాయ అధికారి ఉమాపతి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కె.వెంకేశ్వరరావు, గొల్లె కావేరి,ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గ్రూపు విజయభాస్కర్‌రెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సేని సుధాకర్‌రావు, శాస్త్రవేత్తలు శ్రీధర్, శ్రవణ్, ఏఈవోలు పద్మ గణేష్, కంపెనీ ప్రతినిధి సూరజ్‌లతో పాటు సంతోష్‌రావు, రాజేశ్వర్‌రెడ్డి, భూమేష్‌లతో పాటు రైతులు పాల్గొన్నారు.




# వైద్య సేవ రత్న అవార్డు అందుకున్న డాక్టర్ విజయలక్ష్మి




**ముత్తారం, ప్రభాతవార్త:** హైదరాబాద్ కిమ్స్, సన్ షైన్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫిజియోథెరపీ సెలబ్రేషన్స్‌లో ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన ఫిజియో థెరపీ డాక్టర్ అనంతుల విజయలక్ష్మి వైద్య సేవ రత్న అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, తెలంగాణ ఫిజియో థెరపి డాక్టర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ రిటైర్డ్ న్యాయమూర్తి రజనీ హాజరయ్యారు. ఈ అవార్డుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఇద్దరు ఫిజియో థెరపీ డాక్టర్లను ఎంపిక చేయగా, అందులో ఒకరు ముత్తారం మండలానికి చెందిన డాక్టర్ అనుంతుల విజయలక్ష్మి, ఈ మేరకు ముఖ్య అతిథిగా జస్టిస్ రిటైర్డ్ న్యాయమూర్తి రజనీ చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు. తనకు ఈ అవార్డు రావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని, సంఘానికి ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఐసిఐఎఫ్ డాక్టర్ హరికుమార్, ఆర్తో అండ్ స్పైన్స్ నిపుణులు డాక్టర్ అంబుదాస్, రాష్ట్ర అధ్యక్షుడు కోళ్ల చిట్టిబాబు, కార్యదర్శి ఎం.కిషోర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు హింధూ మాధవి ఉన్నారు.

# సోమశేఖర పిల్లల దవాఖానను ప్రారంభించిన ఎంపీపీ జనగామ శరత్‌రావు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సోమశేఖర పిల్లల దవాఖానను ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సాయిరాంతో కలిసి ఎంపీపీ జనగామ శరత్‌రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి గుండం నరసయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, సర్పంచ్ గాండ్ల సుమతి, పలువురు మండల ప్రజాప్రతినిధులు ఎస్ఐ వెంకటేశ్వర్లు, డాక్టర్ సురేంద్రబాబు, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్‌శంకర్, డాక్టర్ రాజారాంలు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ పిల్లలకు మండల కేంద్రంలో వైద్యుడు అందుబాటులో ఉండడం సంతోషకరమే అని పేదలకు సేవచేసే విధంగా చూడాలని మండల ప్రజలకు 24 గంటలు స్పెషలిస్టు వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించాలని ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులకు సూచించారు.

# రైతులు వ్యవసాయశాఖ సూచనలు పాటించండి

**- ఎంఏఓ వెంకటేశ్**

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలో వరిసాగు చేస్తున్న రైతులకు మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్ పలు సూచనలు చేశారు. ప్రస్తుతం నాటేసిన వరి పంట చాలాచోట్ల పాడైపోతున్నది. రైతు సోదరులు ఎన్ని మందులు కొట్టినా కంట్రోల్ అవడం లేదని బాధపడుతున్నారు. వరిపంట పాడైపోవడానికి ముఖ్య కారణాలు రెండు ఉంటాయని పురుగులు ఆశించడం చేత, నెలలో గంధక విషతుల్యం వలన పురుగులు ఆశించడం చేత అని తెలిపారు. ఈ యాసంగి సీజన్ వివిధ రకాల పురుగులకు అనుకూలంగా ఉండి దుక్కిలో పోటాష్ వేయనందుకు, ఒకేసారి అన్ని రకాల పురుగులు అంటే మొవ్వి పురుగు, ఉల్లికోడు, రేళ్ళరాల్చు పురుగు మొదలగునవి ఆశించడం జరిగినది. కాని రైతులు ఒక మొవ్వి పురుగు నివారణ కొరకు మాత్రమే పురుగుల మందులు వాడారు. అందువల్ల మిగతావి నివారణ కాక బాధపడుతున్నారు. కావున మీ వరి పొలంలో పురుగు ఉధృతి ఉంటే అన్ని రకాల పురుగుల నివారణ కొరకు ఎకరానికి 5 కేజీల బెనుఫురా కార్బు గోళీలు చల్లాలి. బైఫెత్రిన్ 10 శాతం 300ఎంఎల్ ఒక ఎకరానికి చొప్పున మొక్కల పై నుండి కింది వరకు బాగా తడిచేటట్టు ఓపికగా పిచికారి చేసుకోవాలి. తర్వాత వారం రోజుల తేడాతో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ పొడిమందు(75 శాతం ఎస్‌జి) 200 గ్రాములు ఒక ఎకరానికి మొక్కంతా బాగా తడిచేటట్లు ఓపికగా పిచికారి చేసుకోవాలి. ఇట్లా చేస్తే మీ పంటకు ఎలాంటి డోకా ఉండదు. రైతులు గుర్తుంచుకోవలసిన విషయం ఏంటంటే ఒకేసారి యూరియా గుమ్మరియకుండా డోసు ప్రకారం కొద్ది కొద్దిగా వాడాలి. నేలలో గంధక విషతుల్యం వరిపంట తర్వాత వరిపంట వేసుకుంటూ, పొలాన్ని ఆరునియ్యకుండా చేయడం లేదా పై పాటుగా 20:20:0:13 బాగా వాడిన కూడా లేదా నాటిన పొలానికి బాగా నీరు పెట్టి పొలాన్ని ఆరబెట్టకుండా ఉంటే కూడా లేదా బాగా బంకమట్టి నేలలో మురుగు నీరు నిల్వ ఉంటే సమస్య ఉంటుంది. వరి మొక్కల వేర్లు పాడైపోయి, క్రుల్లిపోయి నల్లబడిపోయి పోషకాలు తీసుకోలేని పరిస్థితులో ఉంటాయి. మొక్కల ఆకులు పూర్తిగా ఎండిపోతాయి. మనం పొలంలో దిగినప్పుడు మనం కాలు వేసిన చోట నుండి గాలి బుడగల రూపంగా బయటకి వస్తుంది. పొలమంతా దుర్వాస వస్తుంది(కుళ్ళిన కోడిగుడ్ల వాసన). దీని నివారణకు ఒకటే చిట్కా పొలం నుండి నీరు తీసి వేసి బాగా ఆరబెట్టాలి(చీమ నెర్రెలు వచ్చేదాకా). పాత నీరు తీసేస్తూ కొత్తనీరు పెడుతూ పొలాన్ని ఆరబెడుతూ ఉండాలి. తర్వాత జింక్(చిలేటెడ్ జింక్ 12 శాతం ఇడిటిఎ) మరియు సూక్ష్మ పదార్థాల మిశ్రమాన్ని కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు ఓపికగా మొక్క బాగా తడిచేట్లు పిచికారీ చేసుకోవాలి. అలాంటి పరిస్థితుల్లో జింక్‌ను జింక్ సల్ఫేట్ రూపంలో కానీ మోనోహైడ్రేటెడ్ రూపంలో కానీ వాడవద్దు. ఎందుకంటే దాంట్లో ఉన్న సల్ఫర్(గంధకం) వనల మరల గంధక విషతుల్యం పెరుగుతుంది. పై పద్దతులను పాటించి మీ వరి పొలాలను నిశ్చింతగా రక్షించుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్ రైతులకు పలు సూచనలు చేస్తూ పంటల విషయంలో రైతులకు ఎలాంటి అనుమానాలు ఉన్నా వ్యవసాయశాఖ అధికారుల సహకారం తీసుకోవాలని తెలిపారు.



# బసంతనగర్‌లో ఎయిర్ పోర్టు నిర్మాణానికి బిజెపి నాయకులు చర్యలు తీసుకోవాలి

**- తెలంగాణ లేబర్ పార్టీ అధ్యక్షులు గొర్రె రమేష్**

**పాలకుర్తి, ప్రభాతవార్త:** బసంతనగర్‌లో ఎయిర్ పోర్టు నిర్మాణానికి బిజెపి నాయకులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ లేబర్ పార్టీ అధ్యక్షులు గొర్రె రమేష్ శనివారం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బసంతనగర్ విమానాశ్రయాన్ని తన పార్టీ సహచరులతో కలిసి సందర్శించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి కేశోరాం యామాన్యం ఆధ్వర్యంలో బసంతనగర్‌లో విమానాశ్రయం మనుగడలో ఉందని, చాలా సంవత్సరాల పాటు వాయు దూత్ సేవలు బసంతనగర్, హైదరాబాద్ మధ్య నడువటం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం వుడాన్ పథకం ద్వారా విమానాశ్రయాల అభివృద్ధికి ముందుకు రావడం ఈ సందర్భంగా గమనార్హమని అన్నారు. కేంద్రం నుంచి వచ్చినటువంటి పౌర విమాన యాన శాఖ అధికారులు సర్వే నిర్వహించి అన్ని రకాలుగా అనుకూలంగా ఉంటుందని చెప్పి నేడు సాధ్యం కాదని చెప్పడం సమంజసం కాదని, ఈ విషయంలో బిజెపి నాయకులు బండి సంజయ్, పారిశ్రామిక ప్రాంతానికి చెందిన బిజెపి నాయకులు చొరవ తీసుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకు వచ్చి బసంతనగర్‌లో బ్రౌన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

**- జడ్పీటీసీ నాగం కుమార్**

చందుర్తి, ప్రభాతవార్త :



మారుమూల గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని, గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేస్తామని చందుర్తి జడ్పీటిసి నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శనివారం జిల్లా పరిషత్ నిధులు 1,50,000తో బోర్ మోటార్ ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ దుమ్ము అంజయ్యతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి మండలంలో అన్ని గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేస్తామన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లాపరిషత్ ద్వారా బోరు మోటార్ వేయడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతరాజు నరేష్, నాయ కులు దేవస్వామి, బత్తుల కమలా కర్, లింగాల మల్లయ్య, గుడిసె రమేష్, ప్రధానో పాధ్యాయులు చంద్రశేఖర రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్**

చందుర్తి, ప్రభాతవార్త :



రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బిజెపి పటాన్ చెరువు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ అన్నారు. చందుర్తి మండల బిజెపి కార్యవర్గ సమావేశం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ పాలక్, పఠాన్ చెరువు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. పార్టీ కార్యక్రమాలు, విధివిధానాల మీద చర్చించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష , మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి, నాయకులు పెరుక గంగరాజు, లోకోజు సతీష్, మొకిలే విజేందర్, గడికొప్పుల జీవన్, చింతకుంట సాగర్, మెంగని రాజేందర్, లోలపు శేఖర్, మహేందర్‌రెడ్డి, వంకాయల కార్తీక్, అంబాల శ్రీకాంత్, ఐతం వంశీ, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన అలవాట్లపై చిత్రలేఖన పోటీ

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మర్రిగడ్డ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలనందు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విద్యార్థులకు ఆరోగ్యకరమైన అలవాట్లపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సంపతి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవన విధానానికి గురించి అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ బాల్యదశ నుంచే మంచి అలవాట్లను పాటిస్తూ, కుటుంబ సభ్యులు ఆచరించే విధంగా చూడాలన్నారు. బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, ధూమపానం, మద్యపానం వంటి అనారోగ్య అలవాట్ల నుంచి ప్రజలు దూరం ఉండేట్లు చైతన్యం చేయాలన్నారు. అదేవిధంగా ప్రకృతిలోని గాలి, నీరు, నేల వంటి వనరులను కాలుష్యం చేయకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అప్పుడే మనము, మన చుట్టుపక్కల ప్రజలు ఎలాంటి అనారోగ్య సమస్యల బారినపడకుండా జీవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అఖిల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సెస్ పట్టణ ప్రాతినిధ్య సభ్యుల ఎన్నిక

ముస్తాబాద్, ప్రభాతవార్త :



ముస్తాబాద్ పట్టణ సెస్ ప్రాతినిధ్య సభ్యులుగా మిరుదొడ్డి శేరయ్య, శ్యాగ దేవయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాండ్ల సుమతి, ఉపసర్పంచ్ వేముల రవీందర్‌గౌడ్‌లతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీలో వివిధ హోదాల్లో ఉన్నవారు తాజా మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేరయ్య, దేవయ్యలు తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపి మండల ఉపాధ్యక్షులుగా కార్తీక్

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షులుగా కిష్టంపేటకు చెందిన వంకాయల కార్తీక్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ కార్యకర్తల సహకారంతో పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. తమ నియామకానికి కృషిచేసిన బిజెపి మండల అధ్యక్షులు రాకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. చందుర్తిలో శనివారం జరిగిన సమావేశంలో ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో వేములవాడ పాలక్ పఠాన్ చెరువు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్, నాయకులు విజేందర్, శ్రీకాంత్, లింగారావ్, సతీష్, జీవన్, శేఖర్, మహేందర్, వంశీ, పర్శరాములు, శేఖర్, రాజేందర్ పాల్గొన్నారు.

## బీజేవైఎం చందుర్తి మండల అధ్యక్షులుగా శ్రీకాంత్

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షులుగా అంబాల శ్రీకాంత్‌ను నియమిస్తూ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు.

## డీలర్ రేషన్ బియ్యం అక్రమ దందాను అరికట్టాలి

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలోని కొంతమంది రేషన్ డీలర్లు ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు డబ్బులు ఎరచూపి లబ్ధిదారుల కుటుంబ సభ్యుల ఫింగర్ ప్రింట్ పెట్టించి వారికి వచ్చే ప్రభుత్వ రేషన్ బియ్యానికి కిలోకు సుమారు పది రూపాయల చొప్పున ధర నిర్ణయించి లబ్ధిదారుడికి బియ్యానికి బదులుగా డబ్బులు ఇచ్చి అట్టి బియ్యాన్ని పలువురు రేషన్ డీలర్లు అక్రమంగా అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఐదవ తేదీ నుండి ప్రజాపంపిణీ వ్యవస్థ మొదలు కానున్నందున రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రామ సమస్యలు పట్టించుకోరా?

అనంతగిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని వసంతాపురం గ్రామంలో కార్యదర్శి నిర్లక్ష్యం కారణంగా గ్రామంలో పారిశుద్యం పడకేసిందని, గ్రామాభివృద్ధి ఆమడ దూరంలో ఆగిపోయిందని గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వారు స్థానికంగా మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత లోపించిందని, కార్యదర్శి చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయితీలో స్ప్రే చేసే పంపు, పల్లె ప్రకృతి వనంలో మోటార్ దొంగతనం జరిగినప్పటికీ ఇంత వరకు వాటి గురించి పట్టించుకోలేదని ఆరోపించారు. పల్లె ప్రకృతి వనానికి సరైన బోర్లులు చేయిస్తూ విధులకు సరైన సమయంలో హాజరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్‌లో తడి, పొడి చెత్తను వేరు చేయడం లేదని అంతే కాకుండా చెత్తను సరిగా తరలించిన దాఖలాలు లేవని చెబుతున్నారు. పారిశుద్య కార్మికులతో వ్యక్తిగత పనులు చేయించుకోవడం వలన పారిశుద్య పనులు పడకేశాయని ఆరోపించారు. గ్రామ కార్యదర్శిపై, గ్రామ సమస్యలపై ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా చూసీచూడనట్లు వదిలేశారని, మా ఊరికి ఏ అధికారి దిక్కు మొక్కు లేరా అని ప్రశ్నిస్తున్నారు.

## పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో చేరికలు**

కట్టంగూర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



మండలంలోని పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆపార్టీకి రాజీనామా చేసి టిపిసిసి చీఫ్ ఎ.రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని రేవంత్‌రెడ్డి సమక్షంలో మండలంలోని పలువురు మాజీ సర్పంచులు, మాజీ సింగిల్‌విండో చైర్మన్లు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, టిపిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహా ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరినవారికి రేవంత్‌రెడ్డి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ చౌగోని సాయిలు, పిట్టంపల్లి,ముత్యాలమ్మగూడెం మాజీ సర్పంచులు చౌగోని ప్రమీల, అమరోజు నర్సింహా,మాజీ ఎంపిటిసి ఎం.డి.అన్వర్‌పాషలతోపాటు కల్లెం సైదులు,చౌడోజు బాలకృష్ణలతోపాటు దాదాపు 200మంది కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో పిట్టంపల్లి మాజీ సర్పంచ్ గౌర నరసింహా,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ముక్కామల శేఖర్, న్యాయవాది మేడి విజయ్‌కుమార్, నర్సింగ్ సంతోష్, పల్సాటి వెంకట్‌రెడ్డి, చీర అరుణ్, సిహెచ్ రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు దిగితే ప్రమాదమే

**బీటీ వేశారు... మట్టి మరిచారు**

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండలంలోని వెలిమినేడు – గుండ్రాంపల్లి గ్రామాల మధ్యన జాతీయ రహదారి 65పై ఇటీవల గుత్తేదారు సంస్థ రహదారికి బీటీ పునరుద్ధరణ పనులు చేపట్టారు. జాతీయ రహదారి పాత తారుపై కొత్తగా బీటీ వేశారు. దీంతో గతంలో కన్నా రహదారి ఎత్తు పెరిగింది. భారీ వాహనాలు వచ్చినప్పుడు ద్విచక్రవాహనాలు కిందకు దిగాలంటే ఎత్తు ఉండడంతో అదుపు తప్పి పడే ప్రమాదం ఉంది. దీంతో ద్విచక్రవాహన చోదకులు పక్కకు దిగాలంటే జంకుతున్నారు. వెటనే అధికారులు స్పందించి రహదారి అంచుల వెంట మట్టితో చదును చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

# ప్రతి పేద బిడ్డకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రతి పేద బిడ్డకు మెరుగైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్‌కు ధీటుగా సర్కారు బడులలో వసతులను కల్పిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు. పెద్దపల్లి మండలం దర్గా రాఘవాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 25.07లక్షల వ్యయంతో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా కల్పించిన సౌకర్యాలను శనివారం ఆయన జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే వారిలోఅ పేద వారు ఎక్కువ ఉంటారని, వారు చక్కగా ఏ ఆటంకం లేకుండా అన్ని సౌకర్యాలతో చదివేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, 7,289 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మన జిల్లాలో మొదటి దశలో 191 పాఠశాలలను ఎంపిక చేసి మన ఊరు మన బడి కార్యక్రమం కింద మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్య నారాయణ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన మన ఊరు మన బడి కార్యక్రమం కింద జిల్లాలో మొదటి దశలో 191 పాఠశాలలో 12 రకాల పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో 10వ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, అవసరమైన స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశామని, వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, సర్పంచ్ ఆడేపు వెంకటేశం, పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, ఎంపిపి బి.స్రవంతి, ఎంపిటిసి తోట శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ కె.సదయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, తహశీల్దార్ వెంకట లక్ష్మి, ఎంపిడిఓ రాజు, మండల ప్రత్యేకాధికారి, మండల విద్య శాఖ అధికారి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.




## కామెర్లపై కొనసాగుతున్న సర్వే

రామగిరి,ఫిబ్రవరి04, ప్రభాతవార్త

మండలంలోని కల్వచర్ల గ్రామంలో శనివారం రెండోరోజు బేగంపేట్ వైద్యాబృందం సభ్యులు ఆధ్వర్యంలో కామెర్లపై సర్వే కొనసాగింది. ఈక్రమంలో మొత్తం 457ఇండ్లలోని కుటుంబ సభ్యుల్లో సర్వే నిర్వహించగా 14మంది పచ్చకామెర్ల (జాండీస్) బారిన పడినట్లు గుర్తించారు. అయితే ఇటీవలే 13మంది వివిధ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకోవడంతో వారు కోలుకున్నట్లు గుర్తించినట్లు వైద్యాధికారి తెలిపారు. అదే విధంగా మారో ఒకరు ప్రస్తుతం పచ్చకామెర్ల (జాండీస్) బారినే ఉన్నట్టు బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి ఇల్లుటం ప్రదీప్ తెలిపారు.

## కరీంనగర్ నూతన పోలీస్ కమీషనర్‌కు అల్ఫోర్స్ అభినందనలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త



సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి ప్రాథమిక విధి అని, అభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయూతనివ్వాలని తద్వారా ఉత్తమంగా జీవనాన్ని కొనసాగించవచ్చని ఎల్ సుబ్బ రాయుడు, ఐపీఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ కరీంనగర్ గారిని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా: వి నరేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన సందర్భంగా మాట్లాడారు. కరీంనగర్‌కి వారి సంబంధం విడదీయరానిదని, పోలీస్ కుటుంబాల సంక్షేమానికై వారు ఎంతగానో శ్రమిస్తారని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరు వారిని స్పూర్తిగా తీసుకొని ముందంజలో పయనించాలని కోరారు. అదే విధంగా పోలీస్ శాఖ వారు చేపట్టే వివిధ కార్యక్రమాలకు అల్ఫోర్స్ విద్యాసంస్థల సాకారం అన్ని వేళలా ఉంటుందని, శాంతి స్థాపనకై తమ వంతు కృషి ఉంటుందని నరేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. చారిత్రాత్మక కరీంనగర్‌కు పదోన్నతిలో రావడం చాలా సంతోషకరమైనదని ప్రజల సహకారంతో అద్భుత ఫలితాలను సాధించి మార్గదర్శకంగా నిలుస్తామని నరేందర్‌రెడ్డి ఆశాభావం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా పంచదశ బ్రహ్మోత్సవాలు

**-- కమనీయం రమణీయం స్వామి వారి కళ్యాణం**

**-- ప్రత్యేక పూజలు చేసిన భక్తులు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్‌లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం పంచదశ బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పంచదశ బ్రహ్మోత్స వాలు హరికృష్ణ ఆచార్యులు, వేణుగోపాల ఆచార్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి కళ్యాణం కమనీయం, రమణీయంగా అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు. భక్తులతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కిటకిట లాడింది. భక్తులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా, ఆలయ సభ్యులు ఏర్పాటు చేశారు.

## జూలపల్లిలో ఫ్యామిలీ అడప్షన్ ప్రోగ్రాం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



రామగుండం మెడికల్ కాలేజీ మొదటి బ్యాచ్ వైద్య బృందం ఫీల్డ్ వర్క్ కొరకై ఫ్యామిలీ అడప్షన్ ప్రోగ్రాంను కోసం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ ఆదేశాలతో మేరకు కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి గ్రామాన్ని ఎంచుకున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో గృహ సందర్శన చేస్తూ ప్రజల ఆరోగ్య సమస్యల వివరాలను సేకరించారు. ప్రతీ ఒక్క స్టూడెంట్ ఐదు కుటుంబాలను దత్తత తీసుకుంటూ, రెండున్నర సంవత్సరాల పాటు వారికి సేవలందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా బృందం సభ్యులు తెలిపారు. అంతకు ముందు గ్రామానికి వచ్చిన వైద్య విద్యార్థులకు గ్రామంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పుష్పగుచ్ఛాలు అందించి అపూర్వ స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లపల్లి శంకర్ గౌడ్, ఉప సర్పంచ్ పోలుదాసరి సాయి కుమార్, ఎంపిటిసి సభ్యులు శవ్వ శంకరయ్య, హెచ్ఓడి డాక్టర్ మధుసూదన్, హెల్త్ ఎడ్యుకేటర్ ప్రేమలత, నాగరాజు, పంచాయతీ కార్యదర్శి వెంకట రమణ, వైద్య విద్యార్థులు, ఎఎన్ఎం వినోద, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బందిపాల్గొన్నారు.

## విప్రో సంస్థకి ఎన్నికైన అల్ఫోర్స్ విద్యార్థినిలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త



గత సంవత్సరం నవంబర్ నెలలో జాతీయ స్థాయిలో జరిగిన విప్రో సంస్థ నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రాంకి అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థినిలు కుమారి గ్రీష్మ బీఎస్సీ తృతీయ సంవత్సరం ఎంపికై నారు. ఫిబ్రవరి 3న విప్రో సంస్థ నుండి నియామక పత్రాలను ఈమెయిల్ ద్వారా అందుకున్నారు. విప్రో సంస్థలో స్కాలర్ ట్రైనీ ఉద్యోగంతో బాటు ఉన్నత విద్యాభ్యాసానికి స్కాలర్‌షిప్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థినిలకు నిర్వహిస్తున్న ప్రత్యేక నైపుణ్య శిక్షణా కార్యక్రమాలతో ఉద్యోగాల ఎంపికలో రానిస్తున్నారని, జాతీయస్థాయిలో తమ కళాశాల విద్యార్థిని ప్రతిభ కనబరిచి, ఉద్యోగానికి ఎంపిక అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపాల్ టిపిఏ డా విజయలక్ష్మి, అధ్యాపక బృందం

## సింగరేణి పరిశ్రమ పరిరక్షణకై దీర్ఘ కాలిక మిలిటెండ్ పోరాటాలకు సిద్ధం కావాలి

**- నాలుగు లేబర్ కోడ్‌ల అమలుకు టిఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేయాలి**

గోదావరిఖని, ప్రభాతవార్త.




కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కుల హరించే విధంగా రూపొందించిన కుట్ర పూరిత కార్మిక చట్టాలు అమలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) అనుబంధ సంస్థ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేసింది. కార్మికుల సుదీర్ఘ పోరాటాలతో సాధించుకున్న హక్కులను కాలరాయకుండా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మాణం చేసి కార్మికుల పోరాటాలకు మద్దతు ఇవ్వాలని టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీలను కోరారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం 11వ రాష్ట్ర మహాసభలు ప్రారంభించారు. కార్యక్రమానికి ఐఎఫ్‌టియు జాతీయ కమిటీ ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథిగా పాల్గొనిప్రారంభ ఉపన్యాసం చేశారు. మహాసభ ప్రారంభానికి ముందు సంఘం జెండాను టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చాంద్ పాషా జెండా ఎగురవేశారు. వమాసభలో విప్లవో ద్యమంలో అమరులైన వారికి టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ సంతాప తీర్మాణం ప్రవేశ పెట్టారు. మహాసభ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు కావు, పర్మినెంట్ ఉద్యోగ వ్యవస్థపై ఉద్యోగ భద్రత లేని కాంట్రాక్టు కార్మికులు ఉనికిలోకి వస్తుంది. కార్మిక వర్గం ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధికి విధానాలను వ్యతిరేకిస్తూ ముందుగా సింగరేణిలో ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, ఔట్ సోర్సింగ్ విధానాలను ఆపాలి. ఇప్పుడున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు టి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి.చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ, నాయకులు ఈ.నరేష్, బి.అశోక్, పి.క్రిష్ణయ్య, కొప్పుల శ్రీనివాస్, డి.బ్రహ్మానందం, ఎండి.జాఫర్, ఎం.మల్లేష్, ఎం.దుర్గయ్య, టి.రాయమల్లు, కె.తిరుపతి, ఎం.కొమురయ్య, ఎస్‌సిబాబు, ఎండి.యూసుఫ్, చింతల శేఖర్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు తోకల రమేష్, సిహెచ్.శంకర్, కె.మొగిలి, డి.బుచ్చమ్మ, అరుణోదయ జిల్లా అధ్యక్షులు బతుకుల రాజన్న, ప్రధాన కార్యదర్శి సిహెచ్.అబేద్నేగో, రాజమౌళి, కె.మల్లేష్ తదితరులున్నారు. సభలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు పాటలు పాడుతూ సభను ఉత్తేజ పరిచారు.

# ఐటీ టవర్ నిధుల విడుదల పట్ల బీఆర్ఎస్ యూత్ సంబరాలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం యువత భవిష్యత్తును విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం యువత భవిష్యత్తుకు పునాదుల్లా నిలబడుతుందని బీఆర్ఎస్వీ యూత్ అధ్యక్షులు శివకుమార్ అన్నారు. పట్టణంలోని 40కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఐటీ టవర్ నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపిన మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే జోగురామన్నకు ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ తల్లి చౌక్లో సీఎం కేసీఆర్, కేటీఆర్, ఎమ్మెల్యే జోగురామన్నల చిత్రపటాలకు పాలాభి షేకం నిర్వహించి, మిఠాయిలు తినిపించు కుంటూ జరుపుకున్నారు. ఈసందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యా



వ్యవస్థతో పాటు యువత భవిష్యత్తు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కేంద్రం యువతను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పెద్ద ఎత్తున ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేస్తుందన్నారు. ఐటీ పరిశ్రమలో ఉద్యోగాలంటూ యువత సుదూర ప్రాంతాలకు వెళ్లి అరకొర వసతుల మధ్య ఇబ్బందులు పడేవారని, ఇక జిల్లా యువత అలాంటి ఇబ్బందులు ఉండబోవని స్పష్టం చేశారు. ఈఐటీ పరిశ్రమలో ఉద్యోగా వకాశాలను యువత వినియో గించు కుంటూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ ప్రెసిడెంట్ ప్రశాంత్, సాయికుమార్, సీనియర్ నాయకులు కైయమ్, ఇబ్బు, మహకల్ అజయ్, హాలోక్, రాజేశ్, అభిలాష్, రఘు, సద్దాం పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నేరడిగొండ, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బోథ్ జడ్జి బి. హుస్సేన్ అన్నారు. మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు, మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాల గురించి న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా బోథ్ జడ్జి బి. హుస్సేన్ మాట్లాడారు. విద్యార్థులు బాల్యం నుంచే చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు బాలకార్మిక నిర్మూలన విద్య హక్కు చట్టం లైంగిక వేదింపులు, మోటాటర్ వెహికల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టాలు కోర్టు పరిధిలో జరిగే విషయాలు గురించి అవగాహన కలించారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో క్లాస్ రూమ్స్, హాస్టల్ను తనిఖీ చేశారు. స్కూల్ సమస్యల పరిష్కారం కోసం తక్షణమేప రూ.5వేలు జడ్జి, నేరడిగొండ ఎస్సై సాయన్న రూ.5వేలు స్కూల్ అభివృద్ధికి అందించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ వంద్రం శంకర్, న్యాయవాది ఆడెపు హరీశ్, కుమ్మరి విజయ్, ఎస్సై సాయన్న, ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ మమత, సాహిన్ కానిస్టేబుల్ మోహన్ కోర్టు సిబ్బంది, శ్రావంతి, సంగీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముత్యాల పోచమ్మ అమ్మవారి 17వ వార్షికోత్సవ పోస్టర్ల విడుదల

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్ పట్టణం శాంతినగర్ కాలనీలో గల శ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారి 17వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం రోజు ముత్యాల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో జాతర మహోత్సవ ఆహ్వానపత్రిక గోడపోస్టర్లను ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు, ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ అంకం రాజేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేది నుంచి 13వ తేది వరకు శ్రీ ముత్యాల పోచమ్మ 17వ ఆలయ వార్షికోత్సవ జాతర మహోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి తమమొక్కులు చెల్లించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొండాడి నాగేందర్రావు, ప్రధాన కార్యదర్శి ఐలేని రంజిత్రావు, కోశాధికారి కత్తుల పురం గంగనర్సయ్య, ఉపాధ్యక్షులు లాండేరి రమేష్, అంకం నాగరాజు, చింతపండు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులు నవీన్, మధు, ఆలయ కమిటీ సభ్యులు టీసీ రాజన్న, నర్సింహులు, భీమన్న, ఇస్తారిరాములు, వడ్ల బాపన్న, వెంకటేశ్వర్లు, సూర రాజన్న, రాజేశ్వర్, మేదరి శివ, గోవర్ధన్, సింగు ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు మందకృష్ణ మాదిగ రాక

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఈనెల 5న మధ్యాహ్నం 2గంటలకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజక వర్గ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్మాదిగ తెలిపారు. ఏఎంకె ఫంక్షన్ హాల్లో జరిగే ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. ఈసమావేశం జయప్రదం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పలు మండలాల ఇన్చార్జిలు బరుకుంట సుభాష్ మాదిగ, పాలెపు గణేష్ మాదిగ, జిల్లా పెళ్లి నవీన్ మాదిగ, ఉప్పులేటి శ్రీను మాదిగ, అడ్డిగ స్వామి మాదిగ, చిట్టి రవి మాదిగ, సుంకే అనిల్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు పసుల శ్రీకాంత్ మాదిగ, నరేష్ మాదిగ పాల్గొన్నారు.

## రేపు బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి

**- అవినీతి, అక్రమాలు బయటపడతాయనే అక్రమ అరెస్టులు**

**- బీజేపీ పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



అవినీతి అక్రమాలు బయటపడతాయనే కారణంతో బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేశారని, ఈనెల 6వ తేది సోమవారం రోజు బీజేపీ ఆధ్వర్యంలో నిర్మల్ మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించడం జరుగుతుందని బీజేపీ పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్ అన్నారు. శనివారం రోజు ఆయన భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ నిర్మల్ పట్టణ నూతన మాస్టర్ ప్లాన్ రద్దు కొరకై మొన్న చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేసి, అక్రమంగా అరెస్టులు చేశారని మండిపడ్డారు. తదనంతరం బీజేపీ హైకోర్టును ఆశ్రయించగా ధర్నా కొరకు అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. టీఆర్ఎస్ పాలనలో ఒక నిరసన తెలపడానికి కూడా అవకాశాలు లేకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రమంత్రి ఇంద్రకరణ్రెడ్డి భూ కబ్జాలు ఎక్కడ బయటపడతాయని భయపడి అరెస్టులు చేయించడం జరుగుతుందన్నారు. సోమవారం రోజు జరిగే ధర్నాకు మాస్టర్ప్లాన్లో భూములు కోల్పోతున్న రైతులు, బాధితులు, బీజేపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్, ఉపాధ్యక్షులు మూడారపు దిలీప్, వడ్నాల రాజు తదితరులు ఉన్నారు.

ఆదిలాబాద్ వార్త

## పొదుపు సంఘాలతో సమావేశమైన ట్రైనింగ్ కలెక్టర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని ఉండం గ్రామంలో సంతోషిమాత గ్రామ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ట్రైనింగ్ కలెక్టర్ శ్రీజ హాజరై సంఘ సభ్యులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా సంఘాల పుస్తకాల నిర్వహణ సభ్యుల పొదుపు, అప్పు, వసూలు, బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి, ప్రభుత్వ కార్యక్రమాలు, కంటి వెలుగు, నర్సరీ పెంపకం, ఆసరా, పెన్షన్ గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సంఘం సభ్యులకు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలపై క్షేత్ర సందర్శన చేయాలని ఏటీఎం స్వామికి సూచించారు. ఈ సమావేశంలో సంఘాల ఆన్లైన్ ట్రాన్స్క్షన్స్ గురించి ఏపీఎం వివరించారు. ఈసమావేశంలో స్థానిక గ్రామ సర్పంచ్ కంది పొచ్చుబాయి, నర్సిములు, ఎంపీడీఓ రామకాంత్, ఏపీఎం స్వామి, గ్రామ సంఘం అధ్యక్షురాలు రాజీయ, నిర్మల, పంచాయతీ సెక్రటరీ శ్రీలత, సీసీలు స్వామి, బాపురావు, రమేష్, ఆనంద్రెడ్డి పాల్గొన్నారు.

## ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఖాతాను తెరవండి

**-బీపీఎం శ్రీనివాస్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ఆలోచించి మూడూ సీజన్లు రైతు ఖాతాలలో పీఎం కిసాన్ డబ్బులు 2000 వేస్తున్న సంగతి తెలిసిందే. గత రెండు విడుదల నుంచి కొంత మంది రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ డబ్బులు పడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల కోసం ఇండియన్ పోస్టల్ సర్వీస్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే గ్యాస్ సబ్సిడీ పీఎం కిసాన్ డబ్బులు కేసీఆర్ కిట్ డబ్బులు విద్యార్థులకు స్కాలర్షిప్ డబ్బులు నేరుగా మీ ఖాతాలలోనే జమ కావడానికి మంచి అవకాశాన్ని ఇండియన్ పోస్టల్ కల్పించిందని బీపీఎం శ్రీనివాస్ యాదవ్ తెలియజేశారు.

## నేటి జాతరకు భక్తులు అధికసంఖ్యలో తరలిరావాలి

**- నేడే జాతర, రథోత్సవం**

ఖానాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కడెం మండలంలో ఆదివారం రోజున జరిగే జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని, పోలీసుల సహకారంతో జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ వలన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ జాతర ఆదివారం సాయంత్రం నుంచి మొదలై సోమవారం మధ్యాహ్నం వరకు కొనసాగుతుందని ప్రధాన అర్చకులు బద్దిపర్తి వంశీకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉంచి సానిటేషన్‌పై శ్రద్ధ వహించాలి

**- జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి**
**- రోడ్లపై మట్టిని తొలగించాలి, వందశాతం పన్ను వసూలు చేయాలి**



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : గ్రామీణాభివృద్ధి(రూరల్ డెవలప్‌మెంట్) పనులపై శనివారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి పాలనాధికారి సమావేశ మందిరంలో సంబంధితశాఖ అధికారులతో గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు, పన్ను వసూలు, బృహత్ పల్లె ప్రకృ తి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, నర్సరీలు, శ్రేగిగేషన్ షెడ్స్ తదితర వాటిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ అధికారులను పరిచయం చేసుకుని మాట్లాడుతూ ప్రతీ గ్రామం పరిశుభ్ర తతో పచ్చదనంతో ఉండాలని, పిచ్చిమొక్కలు తొల గించి శుభ్రత పాటించాలన్నారు. పల్లెలన్నీ పచ్చదనంతో కనిపించాలన్నారు. శ్రేగిగేషన్ షెడ్ల ద్వారా తడి,పొడి చెత్తను వేరుచేసి తడిచెత్తతో ఎరువులు తయారు చేయాలన్నారు. దానితో ఆదాయం సమకూర్చుకోవాలని సూచించారు. ప్రతీ గ్రామంలో సోలార్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీజీపీలో రోడ్లపై చెత్త, దుమ్ము, ప్లాస్టిక్ ఏవైన కనిపిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ముఖ్యంగా రోడ్లపై మట్టి లేకుండా శుభ్రంగా ఉంచా లన్నారు. గ్రామాల్లో ఎంపిడివో, ఎంపివో, ఏపివోలు ప్రతీరోజు ఉదయం సంద ర్శించి గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఎంబి రికార్ట్స్ పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. అధికారులందరూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రతీరోజు మండ లాలను సందర్శించడం జరుగు తుందన్నారు. పన్నువసూలులో దస్తురాబాద్, కడెం, మామడ, వెనుకబడి ఉన్నాయని, త్వరగా లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. ఈ సమా వేశంలో సిఈవో సుధీర్, పంచాయతీ అధికారిణ శ్రీలత, ఎంపిడివోలు, ఎంపిపిలు, ఈపివోలు,ఏపివోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీయుడబ్ల్యూజె(ఐజెయు) నాయకులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఇటీవల నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా వరుణ్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టియుడబ్ల్యూజె(ఐజెయు) నాయకులు, కార్యవర్గ సభ్యులు కలెక్టర్‌ను శనివారం రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కలెక్టర్ వరుణ్‌రెడ్డికి పూష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టియుడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్, పూసల పోశెట్టి, కార్యదర్శులు సట్ల హన్మాండ్లు, జల్ల మనోజ్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పరామర్శ

ముధోల్, ప్రభాతవార్త :



తానూర్ మండలంలోని ఖర్బాల గ్రామానికి చెందిన గాడేకర్ ఉజ్వల అనే ఆశా కార్యకర్త ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతిపట్ల విచారం వ్యక్తం చేస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనవెంట జిల్లా జడ్పి వైస్‌చైర్మెన్ సాగరబాయి రాజన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతారెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రకాంత్ యాదవ్, బోరేగామ్ గ్రామ సర్పంచ్ సాయినాథ్ పటేల్, ఖర్బాల ఉప సర్పంచ్ సంజీవ్ గాడేకర్, మాజీ సర్పంచ్ మాధవరావు పటేల్, దహగం సర్పంచ్ సాయినాథ్, హంగిర్గ సర్పంచ్ బాలాజీ, నాయకులు రాజారెడ్డి, సచిన్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల సైన్స్ విద్యార్థులు స్థానిక కోసిని చెరువును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డి. లక్ష్మీనర్సింహం మాట్లాడుతూ క్షేత్రపర్యటన వల్ల విద్యార్థులకు ప్రత్యక్షంగా విషయాలను తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. క్షేత్రపర్యటనలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు వి.దేవేందర్ నీటిలో పెరిగే విధంగా రకాల శైవలాల గురించి విద్యార్థులకు వివరించారు. శైవలాల ఆర్థిక ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. అదే విధంగా నీటి పరిసర ప్రాంతాల్లో పెరిగే టెరిడోఫైటా మొక్కల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ రకాల శైవలాలను విద్యార్థులు సేకరించి కళాశాలలోని మైక్రోస్కోప్ కింద పరిశీలించారు. ఈ క్షేత్ర పర్యటనలో అధ్యాపకులు వెంకటేశం, యాకుబ్, శారద, కృష్ణవేణి పాల్గొన్నారు.

## జిల్లా మాతాశిశు సంరక్షణ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్

**- సంతృప్తి వ్యక్తంచేసిన కలెక్టర్ వరుణ్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



జిల్లా ఏరియా ఆసుపత్రి, మాతాశిశు సంరక్షణ ఆసుపత్రులను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి శనివారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేసి సంతృప్తికరంగా ఉందన్నారు. ఆకస్మిక తనిఖీ సమయంలో ప్రతీవార్డును సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పాటిస్తున్న పారిశుద్యం, పౌష్టికాహార వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సానిటేషన్ చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఐసియులో ఉన్న శిశువు ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రతీగదిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ గంటన్నరపాటు ఆసుపత్రిలోనే ఉండి వైద్య సిబ్బంది రోగులకు అందిస్తున్న సేవలపై ఆరాతీశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కలెక్టర్ వెంట సూపరిండెంట్ దేవేందర్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్స్, నర్సింగ్ సూపరిండెంట్, హెడ్ నర్సు తదితరులు ఉన్నారు.

## 6 నుండి ప్రీ ఫైనల్ పరీక్షలు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేటు, జూనియర్ కళాశాలల్లో 6వ తేదీ నుండి ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని కళాశాల యాజమాన్యాలను జిల్లా మాధ్యమిక విద్యాధికారిణ డాక్టర్ శ్రీధర్ సుమన్ ఆదేశించారు. ఇంటర్మీడియెట్ బోర్డు ప్రకటించిన అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 6 నుండి 13వ తేదీల్లో అన్ని జూనియర్ కళాశాలల్లోని ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు ముందస్తుగా టైంటేబుల్ ప్రకటించి పరీక్షలకు సన్నద్ధం చేయాలని అన్నారు. విద్యార్థుల్లో పఠనం, లేఖన సామర్థ్యాలను పెంచడానికి అంతర్గత పరీక్షలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ పరీక్షల మార్కుల నమోదును జిల్లా స్థాయిలో క్రోడీకరించడం జరుగుతుందని, విద్యార్థులు ప్రీ ఫైనల్ ఫేజుల్లో పరీక్షల్లో మంచి ప్రతిభను కనబర్చాలని సూచించారు.

## నాందేడ్‌లో జరిగే బీఆర్ఎస్ సభా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అల్లోల

ముధోల్, ప్రభాతవార్త :



మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఆదివారం నిర్వహించబోయే బీఆర్ఎస్ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీ అధ్యక్షులు, సిఎం కేసిఆర్ సభకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. సభ ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి శనివారం పర్యవేక్షించారు. సభకు హాజరవుతున్న ప్రజానీకం ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సభా వేదిక అలంకరణ, అతిథులు, ముఖ్య నేతల సిట్టింగ్‌పై నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఎవరికి ఇబ్బంది రాకుండా చూడాలని మంత్రి సూచించారు.

## నిర్మల్‌లో వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బైల్‌బజార్‌లో గల శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ 32వ వార్షికోత్సవం పురస్కరించుకుని శనివారం రోజు రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు జరిపారు. అనంతరం స్వామివారి ఉత్స వ విగ్రహాన్ని రథోత్సవంలో ఉంచి పట్టణ పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్ల బదిలీలలో భాగంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం శనివారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా సాధించే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

# మెగా వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జైనూర్,ప్రభాతవార్త :

ఈనెల 6న జైనూర్ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న మెగావైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతి యాజ్‌లాలలు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో జిల్లా జడ్పిచైర్‌పర్సన్ కోవలక్ష్మి తనయుడు, బీఆర్ఎస్ యువ నాయకుడు కోవ సాయితో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి జన్మదినాన్ని పురస్కరించుకొని కోవలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జైనూర్‌లో 6న మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి వైద్య శిబిరంలో12 మంది ఆయా వైద్యనిపుణులు



హాజరుకానున్నట్లు చెప్పారు. ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబుతాలిబ్, జిల్లా చైర్‌పర్సన్ కోవ లక్ష్మి తనయుడు, బీఆర్ఎస్ యువ నాయకుడు కోవ సాయితో సహకార సంఘం చైర్మన్ కోడప హన్నుపటేల్, సర్పంచ్ పార్వతి లక్ష్మన్, మడావి భీంరావు, ఎంపిటిసి భగవంత్‌రావు, నాయకులు మెస్రం అంబాజిరావు, జాడి రవిందర్, గెడాం లక్ష్మణ్, హైదర్, సతీష్,లక్యసేత్, సతీష్, సమాదాన్, తదితరులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## క్రీడాస్ఫూర్తితో విద్యార్థులు అభివృద్ధి చెందాలి

### జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో అభివృద్ధి చెందాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర క్యాలెండర్‌ను పీఈటి ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆటలలో చురుకుగా ఉంటూ, ఉన్నత శిఖరాలకు ఎదగాలని, విద్యలో రాణించాలని, క్రీడా స్ఫూర్తిని జీవితంలో అలవర్చుకోవాలని, గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తామని, ప్రతీ పాఠశాలలోనూ ప్రతీరోజు కనీసం ఒక పిరియడ్‌ను ఆటలకు కేటాయించి విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఐటిడిఏ జిల్లా డైరెక్టర్ మణెమ్మ, పీఈటిల జిల్లా అధ్యక్షులు నరేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఎస్‌జీఎఫ్ సెక్రటరి పి.సాంబశివరావు, స్పోర్ట్స్ ఆఫీసర్ మధుసూదన్, మీనారెడ్డి, రాకేష్,లక్ష్మి, పాల్గొన్నారు.

## బుద్ధ విహార్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి

వాంకిడి,ప్రభాతవార్త :



వాంకిడి మండల కేంద్రంలో బుద్ధ విహార నిర్మాణానికి నిధులు కేటాయించాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కమీషనర్ యోగిత రాణను వాంకిడి జడ్పిటిసి పారుపల్లి అజయ్‌కుమార్‌క ఓరారు. శుక్రవాకం వాంకిడి మండల సర్పంచ్‌లు, బౌద్ధ వమాసభ జిల్లా అధ్యక్షులు అశోక్, మహుల్కర్‌తో కలిసి షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఆరిఫ్ మహ్మద్‌కు వినతిపత్ర అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కమీషనర్ యోగితారాణా అత్యవసర సమావేశంలో ఉన్నందున సూపరింటెండెంట్ ఆరిఫ్ మహమ్మద్‌కు వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలో బుద్ధ విహార్ నిర్మాణానికి 50 లక్షలు, మండలంలో ఖమాన, సరండి,కనర్‌గాం గ్రామాలకు 5 లక్షల చొప్పున ఎస్సి అభివృద్ధి ఖాఖ గత ఏడాది మంజూరు చేసిందని అయితే ఇప్పటి వరకు అట్టి నిధులు విడుదల చేయలేదని దీంతోన ఇర్మాణ పనులు మధ్యలోనే ఆగి పోయినట్లు ఆయన అన్నారు. వీటి నిర్మాణాలకు నిలిచిపోయి నిధులు విడుదల చేస్తే ఆగిన సగం పనులు పూర్తి చేయవచ్చని అన్నారు. ఈ నిధుల మంజూరు కోసం ఆసిఫాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులతో పాటు జిల్లా అధికారుల దృష్టికి తీసుకొచ్చినట్లు అందరూ సానుకూలంగా స్పందించి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంలో ఆయనతో పాటు బౌదధ వమాసభ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్, వాంకిడి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వాంకిడి సర్పంచ్ తుకారాం, సరండి సర్పంచ్ దుర్గం కమలాకర్,మాజీ ఎంపిటిసి పాల్గొన్నారని తెలిపారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యం పట్టివేత

### 150 బ్యాగుల బియ్యం స్వాధీనం

జైనూర్,ప్రభాతవార్త :



అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు తహసీల్దార్ సమీరుద్దీన్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన ఖాదర్, షరీఫ్‌లు శుక్రవారం అర్ధరాత్రి మహీంద్ర మ్యాక్స్ వాహనంలో అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తుండగా పక్కా సమాచారం మేరకు పట్టుకున్నట్లు తెలిపారు. అట్టి నిల్వ చేస్తున్న స్థలానికి చేరుకోగా అక్రమ అమ్మకాలకు ఇంకా పెద్ద మొత్తలలో బియ్యం నిల్వ ఉంచినట్లు తెలిసిందన్నారు. సుమారు 150 బ్యాగుల బియ్యం పట్టుకున్నామన్నారు. అక్రమ బియ్యం తరలించిన వాహనాన్ని పోలీసులకు అప్పగించామని, 150 బ్యాగుల బియ్యం పట్టుకున్నామన్నారు. అక్రమ బియ్యం తరలించిన వాహనాన్ని పోలీసులకు అప్పగించామని, 150 బ్యాగుల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమ బియ్యం వ్యాపారాన్ని సహించబోమని కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వ్యాపారం చేస్తున్న ఇద్దరు ఖాదర్, షరీఫ్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## 6న జిల్లా బందుకు సహకరించాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఈనెల 6న చేపట్టే జిల్లా బందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్‌కుమార్ తెలిపారు. శనివారం పట్టనంలోని స్థానికంగా ఏరాప్టఉ చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో దాదాపు 90 శాతం మంది విద్యార్థులు వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ వృత్తి ఉన్న కుటుంబాలన ఉండి ఉన్న వారన్నారు. ఇందులో ముఖ్యంగా పత్తి పంట సాగు చేసే వారు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ఈ ఏడాది వర్షాలు అధికంగా పడడంతో దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పత్తికి కనీస మద్దతు ధర రూ. 12 వేలు పెంచాలని గత రెండు నెలల నుండి జిల్లాలోని రైతులు అనేక ఉద్యమాలను చేపడుతున్నారని గుర్తు చేశారు. ఈనెల 6న జిల్లా బందునకు పిలునిస్తున్నట్లు తెలిపారు. దీనికి పూర్తి స్థాయిలో విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బందు పెట్టి రైతులు చేస్తున్న ఉద్యమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్నులే మెంగాజి, శెండే వాసు, బొట్టుపల్లి శ్రీకాంత్, గడ్డల ప్రణయ్, సొనులే దత్తు, వెంకటేష్, సాయిచరణ్, తదితరులు ఉన్నారు.

## మందమర్రి పట్టణంలో యువకుని ఆత్మహత్య

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి పట్టణంలోని ఒకటవ జోన్‌కు చెందిన సబ్బాని నిరంజన్ వయసు 26, వృత్తి ఓసీలో ప్రైవేటు కాంటాక్ట్ ఎంప్లాయ్ శనివారం ఉదయం ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. మృతునికి అమ్మనాన్న ముగ్గురు సోదరులు ఉన్నారు. మృతుని తండ్రి సోడాలు అమ్ముూతు జీవనము కొనసాగిస్తున్నారు. నిరంజన్ మరణ వార్త విని అతని కుటుంబ సభ్యులు, మిత్రులు, కన్నీరు మున్నీరుగా విలపించారు. మందమర్రి పట్టణంలో ఎవరినైనా ఆప్యాయంగా పలకరించే నిరంజన్ ఇక లేరు అనే వార్త పట్టణమంతా దావాణంలో వ్యాప్తి చెందింది అతని ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## దొంగతనం కేసులో ఇద్దరు దొంగల అరెస్టు

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి పాల చెట్టు ఏరియాలో గల పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో తేదీ 01.02.23 అర్ధరాత్రి గుడి తాళాలు పగలగొట్టి విగ్రహం పైన ఉన్న వెండి ఆభరణాలతో పాటు హుండీని పగలగొట్టి అందులో ఉన్న నగదును అపహరించడం జరిగింది. గుడి పూజారి కృష్ణ కాంతాచార్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గుడి పరిసర ప్రాంతాలలో ఉన్న సిసి కెమెరాల ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు నిన్న మంచిర్యాల ఫ్లైఓవర్ కింద ఉన్న ఆటో మెకానిక్ షెడ్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. నిందితుల్లో ఒకరైన గంగిపల్లి మోహన్ చిన్న మొండి 15 సంవత్సరాల క్రితం మందమర్రిలోనే నివాసం ఉండే వాడని అప్పుడు ఇదే దేవాలయంలో దొంగతనం చేసి జైలు శిక్ష అనుభవించాడని ఇంకొన్ని నేరాలు చేసినందుకుగాను అతను మందమర్రి నుంచి వెళ్లిపోయి కృష్ణ కాలనీలో ఆటో నడుపుతూ జీవించేవాడని అప్పుడు పరిచయమైన ఆటో మెకానిక్ మొహమ్మద్ అదిల్‌తో కలిసి మరల మందమర్రి పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో దొంగతనం చేశాడని ఎస్సై తెలియజేశారు. నిందితుల నుంచి 1008 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన సంపత్, గోపాల్‌ను ఎస్సై అభినందించారు.

## మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షునిగా ఎండి పాషా

మందమర్రి, ప్రభాతవార్త

తెలంగాణ కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా సేవాదళ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎండి పాషాను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నియమించడం జరిగింది. ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర కాంగెస్ వ్యవహారాల ఇంచార్జ మాణిక్ ఠాగూర్, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో ఎండి పాషాకు నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. వారి వెంట కాంగ్రెసన సేవాదళ్ మహిళా చీఫ్ ఆర్గనైజరన స్టేట్ ప్రెసిడెంట్ భవాని త్రివేది, మంచిర్యాల జిల్లా చీఫ్ ఆర్గనైజర్ హాఫీజ్ ఊర రహమాన్, మంచిర్యాల జిల్లా సేవాదళ్ జనరల్ సెక్రటరీ మేకల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు- మన బడి పాఠశాలల్లో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

మంచిర్యాల, ప్రభాతవార్త:

విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మన ఊరు - మన బడి, మన బస్తీ - మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా అన్ని మౌళిక సదుపాయాలు కల్పించి విదాయర్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు జిల్లాలో కార్యక్రమం మొదటి విడుతలో ఎంపికైన పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్



బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్‌లో ట్రైనీ కలెక్టర్ పి. గౌతమితో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, నోడల్ అధికారి సప్టర్ అలీఖాన్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమం మొదటి విడుతలో భాగంగా జిల్లాలో 248 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, అదనపు గదులు, ప్రహారీగోడ, వంటశాల, భోజనశాల, మూత్రశాలలు, త్రాగునీరు, విద్యుత్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. 36 ఆదర్శ పాఠశాలల్లో పెయింటింగ్, గ్రీన్ చాక్ బోర్డులు, డ్యుయల్ డెస్క్ పంపిణీపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే సమస్యకి పరిష్కారం

**- ప్రభుత్వ విప్ బాల్క సుమన్**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



రామకృష్ణాపూర్‌లోని పాత వర్క్ షాప్ ముందు కొనసాగుతున్న డంపు యార్డులో గత కొద్ది రోజులుగా గుర్తు తెలియని వ్యక్తులు చెత్తను తగలబెట్టడం వలన పొగ వస్తుందని దీనివలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రెండో వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ గుర్తించి ప్రభుత్వ విప్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు తెలుపగా ఆయన వెంటనే స్పందించి చరవాణి ద్వారా మందమర్రి జియం, మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణకు ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే వాటర్ ట్యాంకుతో పొగ వస్తున్న ప్రాంతంలో మున్సిపల్ అధికారులతో నీళ్లు పోయించారు. సింగరేణి అధికారులు జెసిబి సహాయంతో డంప్ యార్డుని క్లీన్ చేశారు. సమస్య ఉందని చెప్పిన వెంటనే స్పందించి తక్షణమే సమస్యకు పరిష్కారం చూపిన ప్రభుత్వ విప్‌కు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ నెల 7న జర్నలిస్టుల కొరకు ప్రత్యేక కంటి వెలుగు శిబిరం నిర్వహణ

మంచిర్యాల, ప్రభాతవార్త:

జిల్లా వైద్య-ఆరోగ్య అధికారి డా॥జి.సి సుబ్బారాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పత్రికా విలేకరులు, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ ఛానళ్ల జర్నలిస్టుల కొరకు ఈ నెల 7న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలనందు ఉదయం 9గం॥ల నుండి సాయంత్రం 4గం॥ల వరకు ప్రత్యేక కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, శిబిరానికి ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

**- మాజీ ఎం.పి వివేక్ వెంకటస్వామి**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ బెల్లంపల్లి మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు గజెల్లి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోజున బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామములో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతాపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపి వెంకటస్వామి, జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్‌రావు పాల్గొన్నారు. తదుపరి వారు మాట్లాడుతూ పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని దీనికి ప్రతి యొక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మండలంలోని ప్రతి శక్తి కేంద్రాలలో బహిరంగ సభలు నిర్వహించాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళ్లి రాబోయే రోజుల్లో తెలంగాణలో కాషాయ జెండా ఎగిరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు మనిమంద రమేష్, అందుగుల శ్రీనివాస్, అసెంబ్లీ ఇంచార్జ్ అన్నపూర్ణ సుదర్శన్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి బెల్లంపల్లి మండల ఇంచార్జ్ చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు హరీష్‌గౌడ్, జిల్లా కార్యదర్శులు రజిని, గోవర్ధన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిశ్రమ పరిరక్షణకై దీర్ఘ కాలిక మిలిటెండ్ పోరాటాలకు సిద్ధం కావాలి

**- నాలుగు లేబర్ కోడ్‌ల అమలుకు టిఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేయాలి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కుల హరించే విధంగా రూపొందించిన కుట్ర పూరిత కార్మిక చట్టాలు అమలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) అనుబంధ సంస్థ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేసింది. కార్మికుల సుదీర్ఘ పోరాటాలతో సాధించుకున్న హక్కులను కాలరాయకుండా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మాణం చేసి కార్మికుల పోరాటాలకు మద్ధతు ఇవ్వాలని టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీలను కోరారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం 11వ రాష్ట్ర మహాసభలు ప్రారంభించారు. కార్యక్రమానికి ఐఎఫ్‌టియు జాతీయ కమిటీ ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథిగా పాల్గొనిప్రారంభ ఉపన్యాసం చేశారు. మహాసభ ప్రారంభానికి ముందు సంఘం జెండాను టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర




అధ్యక్షుడు చాంద్ పాషా జెండా ఎగురవేశారు. వమాసభలో విప్లవో ద్యమంలో అమరులైన వారికి టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ సంతాప తీర్మాణం ప్రవేశ పెట్టారు. మహాసభ రెండు నిమిషాలు మౌనం పాటించారు. పర్మినెంట్ ఉద్యోగ వ్యవస్థపై ఉద్యోగ భద్రత లేని కాంట్రాక్టు కార్మికులు ఉనికిలోకి వస్తుంది. కార్మిక వర్గం ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధికి విధానాలను వ్యతిరేకిస్తూ ముందుగా సింగరేణిలో ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, ఔట్ సోర్సింగ్ విధానాలను ఆపాలి. ఇప్పుడున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షుడు టి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ, నాయకులు ఈ.నరేష్, బి.అశోక్, పి.క్రిష్ణయ్య, కొప్పుల శ్రీనివాస్, డి.బ్రహ్మానందం, ఎండి.జాఫర్, ఎం.మల్లేష్, ఎం.దుర్గయ్య, టి.రాయమల్లు, కె.తిరుపతి, ఎం.కొమురయ్య, ఎన్‌సిబాబు, ఎండి.యూసుఫ్, చింతల శేఖర్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు తోకల రమేష్, సిహెచ్.శంకర్, కె.మొగిలి, డి.బుచ్చ మ్మ, అరుణోదయ జిల్లా అధ్యక్షులు బతు కుల రాజన్న, ప్రధాన కార్యదర్శి సిహెచ్. అబేద్నేగో, రాజమౌళి, కె.మల్లేష్ తదితరు లున్నారు. సభలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు పాటలు పాడుతూ సభను ఉత్తేజ పరిచారు.

# మంచిర్యాల వార్త

## సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి పత్రం

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థలో ఉన్న కళాశాలను నూతనంగా ఏర్పాటు చేయాలని శనివారం కళాశాల నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ వెళ్లి తహసిల్దార్ జ్యోత్స్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ లక్షెట్టిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థలో ఉన్నాయి. దాదాపు 500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఆ కళాశాలలో టాయిలెట్స్ సౌకర్యం లేక, మినరల్ వాటర్ లేక, అలాగే పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ మంచిర్యాల జిల్లా 16వేల కోట్లు రూపాయాలు పెండింగ్ ఉన్నాయి. వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సర్కారు బడులను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దుతుంది

**- పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్**

పాలకుర్తి, ప్రభాతవార్త.



ప్రభుత్వం సర్కారు బడులను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దుతుందని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. శనివారం పాలకుర్తి మండలంలోని గన్‌శ్యాందాస్ నగర్‌లో ఎంపిపిఎస్ పాఠశాలలో 13లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు చెట్ల కింద బళ్లని ప్రభుత్వ పాఠశాలను హేళన చేసిన రోడ్ల నుంచి నేడు కార్పొరేట్ స్థాయికి పాఠశాలలు ఎదిగాయని ఆయన అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తరువాత సామాన్య ప్రజలకు తమ పిల్లల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేందుకు ఒక మార్గం ఏర్పడిందని అన్నారు. అన్ని వర్గాలకు చెందిన రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిందని ఆయన అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమాన్ని కెసిఆర్ ప్రభుత్వం చేపట్టడం ప్రభుత్వ పాఠశాలలకు మరింత ఊత నిచ్చిందని పుట్ట మధూకర్ చెప్పుకువచ్చారు. నేడు సామాన్య మానవులు విద్య, వైద్యం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, అలాంటి పరిస్థితిని దూరం చేయాలనేటువంటి ఆలోచనలతోనే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకే మన ఊరు మన బడి పథకం ద్వారా అంకురార్పణ జరిగిందని పుట్ట మధూకర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 191 పాఠశాలల్లో 12 రకాల పనులు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. విద్యార్థులకు కిచెన్ అధునాతన మరుగుదొడ్లు, అనేక ఇతర మౌళిక వసతులతో పాఠశాలల్లో అభివృద్ధి జరుగు తుందని ఆమె చెప్పారు. సర్పంచ్ సూర సమ్మయ్య, జిల్లా విద్యాశాఖాధికారి మాధవి, మండల ప్రత్యేకాధికారి శివయ్య, ఎంపిడిఓ లలిత, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్‌తోపాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కన్నాల లారీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పీట్ల గోపాల్, ఎంపిటిసి బండారి శ్రావణి కిరణ్, వార్డు సభ్యులు కంకటి శ్రీను, ఎంసిహెచ్ చైర్మన్ తదితరులున్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఫోర్ట్ హైస్కూల్లో మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.22 లక్షలతో పూర్తి చేసిన ఆధునీకరణ పనులను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని,జగిత్యాల నియోజకవర్గంలో 70 పాఠశాలలో రూ.28 కోట్లతో అభివృద్ధి చేసుకున్నామని నేటి కోసం ఆలోచన చేసేవాడు రాజకీయ నాయకుడు అయితే రేపటి కోసం కూడా ఆలోచన చేసేవాడు ప్రజా నాయకుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,కౌన్సిలర్ ఫర్వీన్ సుల్తానా,కో ఆప్షన్ హనీస్ కుతెజా,రియాజ్ మామ,మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ఎఎంసి వైస్ చైర్మన్ ఆసిఫ్,మాజీ ఎఎంసి మోసిన్ ,కమాల్, నవీద్, అమీన్, పిరోజ్, ఖలీద్ ఖాన్, సలావుద్దీన్మున్నా, బాపిత్ ఖాన్,యూత్ అధ్యక్షులు గిరి,గౌస్, ర్యాన్, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ఇష్టంతో పని చేస్తేనే విజయాలు

ఎవరి వృత్తిలో వారు బాధ్యతతో పని చేస్తేనే ముందుకెళ్తాం

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతేనే సంతృప్తి

మహబూబ్‌నగర్ కలెక్టర్ జి.రవి



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ప్రభుత్వ అధికారులు ఇష్టంతోని పనిచేస్తేనే విజయాలు సులభంగా వస్తాయని మహబూబ్‌నగర్ కలెక్టర్ జి.రవి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లాలో మూడు సంవత్సరాలు పనిచేసిన కలెక్టర్ జి.రవి పట్టణంలోని విరుపాక్షి గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు మాట్లాడుతూ కలెక్టర్ జి.రవి జగిత్యాల జిల్లాలో మూడు సంవత్సరాలు కలెక్టర్‌గా పదవి బాధ్యతలు నిర్వహిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు జిల్లా అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి సమన్వయంతో ఆ పథకాలు పూర్తి స్థాయిలో అర్హుల అందే వరకు తీవ్రంగా కృషి చేయడంతో పాటు జిల్లా అధికారులతో పనిచేస్తూ జిల్లాను ముందు వరుసలో నిలపాలని పేర్కొన్నారు.మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి.రవి మాట్లాడుతూ ఉద్యోగులను ప్రేమ ఆప్యాయలతో పని చేయించుకుంటేనే ఇష్టపూర్వకంగా పనిచేస్తారు అని ప్రతి అధికారి అన్ని విషయాల్లో అనుభవం లేకపోయినా వారివారి పనితనాన్ని బట్టి ముందుకు తీసుకెళ్లే బాధ్యత జిల్లా కలెక్టర్లగా ఎంతో కృషి చేయాలని అన్నారు.ప్రతి ఉద్యోగి చేసిన పనిని ఫలితం ఆశించకుండానే చేసుకుంటూ వెళ్లాలని దాని ఫలితం తర్వాత వస్తుందని ప్రతి ఒక్కరూ పనిచేసే పనిలో బాధ్యతయుతంగా పనిచేస్తే విజయాలు వారి సొంతమవుతాయన్నారు.కలెక్టర్ జి.రవిని జిల్లా అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ భాస్కర్,అదనపు కలెక్టర్లు బిఎస్ లతా,మకరందం,ఆర్డీవో మాధురి,డీఎస్పీ ప్రకాష్,కలెక్టర్ జి.రవి ఉన్నారు.

# కోరుట్ల నియోజకవర్గానికి మరో 5కోట్ల 60లక్షల నిధులు మంజూరు

- మంజూరు చేసిన పంచాయితీరాజ్‌శాఖ
- ముఖ్యమంత్రికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** కోరుట్ల నియోజకవర్గానికి మరో 5కోట్ల 60లక్షల రూ.ల నిధులు పంచాయితీ రాజ్‌శాఖ ద్వారా మంజూరు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కి, పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శనివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ ఇట్టి నిధులు కోరుట్ల నియోజకవర్గంలో పలు రోడ్ల నిర్మాణానికి మంజూరైనట్లు తెలిపారు. కాగా జోగినపల్లి నుండి కల్లూర్ రోడ్డు నిర్మాణానికి రూ.1కోటి రూ.లు, కల్లూరు నుండి ధర్మారం రోడ్డు నిర్మాణానికి రూ.70లక్షల నిధులు, మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ నుండి గుండంపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.1.20కోట్ల నిధులు, రేగుంట నుండి వెంపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.1.20కోట్లు, చిట్టాపూర్‌లో రోడ్డు నిర్మాణానికి రూ.40లక్షల నిధులు, మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్‌లో నుండి మెట్లచిట్టాపూర్ వరకు రోడ్డు నిర్మాణానికి రూ.20లక్షల నిధులు, కోమటికొండాపూర్ నుండి జోగినిపల్లి గ్రామాలకు రోడ్డు నిర్మాణానికి రూ.15లక్షల నిధుల చొప్పున, ఆత్మకూర్, ఆయిలాపూర్ గ్రామాలలో రోడ్డు నిర్మాణానికి రూ.10లక్షలు నిధుల చొప్పున , మల్లాపూర్, తిమ్మాపూర్, వర్షకొండ, వెంపల్లి గ్రామాలలో రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. సిఎం కెసిఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయన్నారు. గత ప్రభుత్వాల పాలనలో జరగని అభివృద్ధి ఒక్క బిఆర్ఎస్(టిఆర్ఎస్) పాలనలో ఎన్నో రెట్లు జరగాయని తెలిపారు.

# రక్షణతో ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి : డైరెక్టర్ ఎన్‌వికె



**రామగిరి,ఫిబ్రవరి04,ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో నిరంతరంగా రక్షణలు పాటిస్తూ బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవాలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ సంబంధిత అధికారులకు సూచించారు. వివరాల్లోకి వెళ్ళితే శనివారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 జీయం తన్నీరు వెంకటేశ్వరరావుతో పాటు ఏరియాలోని అధికారులతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గనిలో నిరంతరంగా రక్షణ చర్యలను పాటిస్తూ బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడంకు అందరు కలిసికట్టుగా కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏరియా ఇంజనీరు ఎలీషా, పద్మరాజు, చంద్రశేఖర్, శ్రీనివాసులు, తదితరులున్నారు.

**క్యాన్సర్‌పై అవగాహన:** 2శనివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఆర్జీ3 ఏరియాలోని సేవా సమితి సభ్యులకు సేవాభవన్‌లో అవగాహన సదస్సు నను కల్పించారు. ఈఅవగాహన సదస్సులో పాల్గొన్న రామగుండం ఏరియా వైద్యాధికారి పద్మ సేవ సమితి సభ్యులకు బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్లపై అవగాహనను కల్పించారు. అదే విధంగా క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే చికిత్సలతో పూర్తిస్థాయిలో నయం చేయవచ్చాన్నారు. ఈ అవగాహన సదస్సులో ఆర్జీ3 ఏరియాలోని సేవా సమితి సభ్యులు తదితరులున్నారు.

## ఎస్పీని కలిసిన రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలానికి చెందిన అక్కరాజు శ్రీనివాస్ రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అఖిల్ మహజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సిరిసిల్ల జిల్లాకు వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రజక సంఘం నాయకులు, టిఆర్ ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## ట్యూటర్ పోస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 10న 16 ట్యూటర్ పోస్టులకు సమీకృత కలెక్టరేట్‌లో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని రామగుండం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ తెలిపారు. రామగుండంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న 4 అనాటమీ, 3 ఫిజియాలజీ, 4 బయో కెమిస్ట్రీ, 2 ఫార్మకాలజీ, 3 ఫోరెన్సిక్ మెడిసిన్ ట్యూటర్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రతిపాదికన భర్తీ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 10న ఉదయం 11గంటలకు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమావేశ మందిరంలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, అర్హత గల 45 సంవత్సరాల లోపు వయస్సు గల అభ్యర్థులు విద్యార్హతలు, కుల సర్టిఫికేట్, 1 నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికేట్స్‌తో హాజరు కావాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## ఓసిపి -I సిహెచ్‌పిలో ప్రమాదం

- సింగరేణి కార్మికుడు మృతి



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ ఆర్జీ 3 ఏరియా ఓసిపి 1 సిహెచ్‌పిలో శనివారం ఉదయం షిఫ్ట్‌లో జరిగిన ప్రమాదంలో సింగరేణి కార్మికుడు మృతి చెందాడు. పూర్తి వివరాల ప్రకారం బట్టి జైనాథ్ కుమార్ (28) సిహెచ్‌పిలో ట్రైనీ వెల్డర్‌గా ఫీడర్ పక్కన విధులు నిర్వహిస్తుండగా, ఉదయం 10గంటల సమయంలో ఫైర్ ఎక్స్‌ఛేంజర్ బ్లాస్ట్ కావడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే తోటి కార్మికులు అతన్ని సింగరేణి ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదానికి కారణం ఫైర్ సేఫ్టీ కోసం వాడుతున్న ఎక్స్‌ఛేంజర్ సరైన నిర్వహణ లేకపోవడం వల్లనే పేలినట్లు కార్మికులు ఆరోపిస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. అలాగే ఆర్జీ 2 ఓసిపి 3లో ఇపి ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న పల్లెనేని ప్రకాష్ రావు (59) అనే కార్మికుడు గుండెపోటుతో మరణించారు. రాత్రి షిఫ్ట్‌లో విధులు నిర్వహిస్తుండగా, గుండె పోటు రావడంతో డంపర్‌లోనే మృతి చెందినట్లు తెలిసింది.

**రక్షణ చర్యల్లో సింగరేణి విఫలం...:** రక్షణ చర్యలు చేపట్టడంలో సింగరేణి విఫలం అవుతుందని పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి అన్నారు. ఓసిపి 1లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన జైనాథ్ కుమార్ మృతదేహాన్ని గోదావరిఖని ఏరియా ఆసుపత్రిలో ఆమె పరిశీలించారు. ఎలాంటి రక్షణ లేకుండా కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ప్రమాదానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి..:** ఓసిపి 1 సిహెచ్‌పిలో ప్రమాదానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి.అశోక్ డిమాండ్ చేశారు. ఫైర్ ఎక్స్‌ఛేంజర్ నాణ్యతను చెకప్ చేసి గంటలు గడవక ముందే పేలుడుకు గురి అయ్యి ప్రమాదంలో వెల్డర్ కార్మికుడు బట్టి జైనాథ్ కుమార్ మరణించడం జరిగిందని అన్నారు. దీనికి ప్రధానంగా నాణ్యత లోపాలా లేదా పర్యవేక్షణ లోపాలా అనేది ఈ ప్రమాదంపై డిడిఎంఎస్ పూర్తి స్థాయిలో విచారణ చేసి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

